


# మన జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 6 సంచిక : 55 పేజీలు : 8 వెల : రూ.2/- సోమవారం 23 మార్చి 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


# మళ్లీ మాదే అధికారం

● సిద్దిపేటలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే మంత్రి పదవి ● రూ.3500 కోట్ల రైతు భరోసా విడుదల ● ఎగుమతులు చేసే స్థాయికి రైతులు ఎదగాలి ● వ్యవసాయమూ తెలుసు.. చీడపీడలకు ఏ మందు వేయాలో తెలుసు ● అన్ని నియోజకవర్గాల్లో సమానంగా అభివృద్ధి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ● నర్మెట్టలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం, రైతు ఉత్సవాల సభ ● వంట నూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన





**సిద్దిపేట,మన జనప్రగతి మార్చి 22:** రైతులు ఒకే విధంగా పంటలు వేయకుండా పంటల మార్పిడి చేసుకోవాలి.. దానివల్ల పంటలు పుష్కలంగా పండి ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటారు. వాణిజ్య పంటల సాగువైపు మళ్లాలి. రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నాం.. రాష్ట్రంలోని 73 లక్షల మంది రైతులకు ఈ పెట్టుబడి సాయం అందనుంది. రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో నర్మెట్ట గ్రామంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్‌పామ్ పరిశ్రమను ఆదివారం మంత్రులతో కలిసి ప్రారంభించారు. అక్కడే నిర్మించతలపెట్టిన వంటనూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు ఉత్సవాల బహిరంగ సభలో రైతు భరోసా నిధులను సీఎం విడుదల చేశారు. ఇవాళ బ్యాంకులకు సెలవు దినం కావడంతో రైతుల ఖాతాల్లో రేపు డబ్బులు జమ కానున్నాయి. తొలి విడతగా ఎకరంలోపు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు ఖాతాల్లో జమకానున్నాయని, ఆ తర్వాత రెండో విడతలో రూ.2,650 కోట్లు, మిగతా2లో...

## కేంద్రమంత్రులతో మోడీ కీలక భేటీ

పశ్చిమాసియా ఉద్రిక్తతల నడుమ సమావేశం

పెట్రోలియం, విద్యుత్, ఎరువులపై చర్చ

సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం

హాజరైన రాజ్‌నాథ్, అమిత్ షా, నడ్డా, పలువురు మంత్రులు



**న్యూఢిల్లీ మన జనప్రగతి మార్చి 22:** పశ్చిమాసియా యుద్ధం తీవ్రతతో దేశంలో నెలకొన్న గ్యాస్ సంక్షోభం, ముడి చమురు కొరత వంటి అంశాలపై ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. యుద్ధం కారణంగా మిగతా2లో...


## మూసీని శుద్ధి చేయండి... ఇండ్లు కూల్చొద్దు

కుల్చాల్సి వస్తే ముందుగా పేదలకు పునరావాసం కల్పించాలి

మూసీ పునరుజ్జీవంపై చర్చలో బీజేపీ అధ్యక్షులు రాంచందర్‌రావు




**హైదరాబాద్, మన జనప్రగతి మార్చి 22:** మూసీ ప్రక్షాళనలో భాగంగా శుద్ధి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు చెప్పారు. ఈ క్రమంలో పేదల ఇండ్లను కూల్చకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ కూల్చాల్సి వస్తే ముందుగా పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో 'మూసీ నది పునరుజ్జీవనం-వాస్తవాలు' మిగతా2లో...




## శత్రువుల నౌకలు తప్ప అన్నింటినీ అనుమతిస్తాం..

- హోర్ముజ్ సంధిపై ఇరాన్ ప్రకటన

**ఇరాన్ , మన జనప్రగతి మార్చి 22:** హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. శత్రువుల నౌకలు మినహా మిగిలిన దేశాల నౌకలు అన్నింటినీ హోర్ముజ్ జలసంధి నుంచి అనుమతిస్తామని ప్రకటించింది. 48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవాలని, మిగతా2లో...

## రైతుబంధు పాలన పోయి.. రాబందుల పాలన వచ్చే...

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**హైదరాబాద్,మన జనప్రగతి మార్చి 22:** రైతుబంధు పాలన పోయి రాబందుల పాలన వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎక్స్ ద్వారా స్పందించారు. పండించిన పంటను కాంగ్రెస్ సర్కారు కొనకపోవడంతో నానాకష్టాలు పడుతున్న రైతన్నల గోడు తెలుసుకునేందుకు నవంబర్ 18న తాను స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్‌కు వెళ్లానని గుర్తు చేశారు. అంతకు ముందురోజే ఆదిలాబాద్ జిల్లా ఆర్లీ(బీ)కి గ్రామానికి చెందిన తుడుం గణపతి మీడియాతో కష్టాలు చెప్పుకుంటూ కన్నీటి పర్యంతం అయ్యారని గుర్తు చేశారు.

మిగతా2లో...

## హైదరాబాద్‌ను మించి.. అమరావతి!

- ● అన్ని విధాలా రాజధాని అభివృద్ధి
- ● నాలెడ్జ్ ఎకానమీని ఊహించే ఐటీకి ప్రోత్సాహం
- ● తిరుమల దర్శనాలలో ఏఐ టెక్నాలజీ వినియోగం
- ● కల్తీ నెయ్యికి ఆస్కారం లేకుండా ప్రయోగశాలలు
- ● భవిష్యత్తులో ఏఐ, స్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకం
- ● రాష్ట్రాభివృద్ధికే స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్
- ● ప్రతి ఒక్కరూ 'గివ్ బ్యాక్ టు సొసైటీ'ని ఆచరించాలి
- ● ఐఎస్‌బీ లెర్నింగ్ సమ్మిట్-2026లో చంద్రబాబు



**హైదరాబాద్, మన జనప్రగతి మార్చి 22:** ఏపీ రాజధాని అమరావతిని హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని నిర్మాణం కోసం భూ సమీకరణ చేశామన్నారు. రాజధానిని అద్భుత నగరంగా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. వైసీపీ హయంలో నాటి పాలకులు అమరావతిని శ్మశానం అంటూ గేలి చేశారని, తర్వాత దాన్ని విధ్వంసం చేశారని మండిపడ్డారు. 2024లో తమ ప్రభుత్వం వచ్చాక రాజధానిని పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. అమరావతిని స్మార్ట్, బ్లూ-గ్రీన్ రాజధానిగా అభివృద్ధి చేయడంతో పాటు హైదరాబాద్‌ను మించి ఎదిగేలా లక్ష్యం నిర్దేశించుకున్నామని తెలిపారు. అమరావతిలో త్వరలో క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, భవిష్యత్‌లో క్వాంటం పరికరాల తయారీకి కూడా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సాంకేతికత, ఆర్థిక సంస్కరణలు, భవిష్యత్ ప్రణాళికలపై ప్రసంగించారు. ఆయన ఏమన్నారంటే.. మిగతా2లో...

## ఖమ్మం, ప్రజల జీవితాలను మెరుగుపరిచే.. పీపుల్స్ బడ్జెట్..!

● నేటి నుండి రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు భరోసా నిధులు ● రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలు

● రాష్ట్ర జీడీపీని పెంపొందించేలా బడ్జెట్ ప్రవేశపెట్టాం : ఉపముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి మల్లు భట్టివిక్రమార్క



2లో

## తొలివిడత రైతుభరోసా రూ.3446.94 కోట్లు

- నేడు రైతు ఖాతాల్లో జమ

- మొదట విడతలో ఎకరా వరకు అందరికీ వర్తింపు

- 68.90 లక్షల మంది రైతులకు లబ్ధి

- ఏప్రిల్ రెండో వారంలో రెండో విడత రూ.2,650 కోట్లు




2లో

## కాంగ్రెస్‌లో కొనసాగే పరిస్థితి లేదు

25న పార్టీ సభ్యత్వానికి రాజీనామా : మాజీ మంత్రి జీవన్‌రెడ్డి



2లో

## నేడు అసెంబ్లీలో వీవీపీ బిల్లు

- బేవరేజెస్ కార్పొరేషన్ వార్షిక నివేదిక ప్రతిపాదన

- అపాయింట్‌మెంట్లు, సిబ్బంది హేతుబద్ధీకరణ బిల్లు



2లో

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
23 -03-2026

# మళ్ళీ మాదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

చివరి విడత గా రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నామని తెలిపారు. మొత్తం 45 రోజుల్లో రైతు భరోసా కింద 9వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. గతంలో కేసీఆర్ హయాంలో రైతుల కోసం ప్రతినెలా రూ.2533 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం 28 నెలల్లో ప్రతి నెలా రూ.5500 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేస్తోందని చెప్పారు. తుఫాన్‌కి కామారెడ్డి ప్రాంతాల్లోని పొలాల్లో ఇసుక మేటలు వేశాయని, పంట నష్టం జరిగితే ఎకరానికి రూ.10 వేల పరిహారం ఇచ్చామని అన్నారు. ఈ 28 నెలల్లో రైతుల కోసం లక్షా 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు. **రైతులు వాణిజ్య పంటల వైపు వెళ్లాలి..** ఒకప్పుడు క్వింటాల్ పసుపు అమ్మితే తులం బంగారం వచ్చేది, కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయని సీఎం అన్నారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాలని సూచించారు. రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని, రంగారెడ్డి జిల్లా చుట్టూ ఒకప్పుడు పాడి పరిశ్రమ, పండ్ల తోటలు ఉండేవని, ఇప్పుడు రియల్ ఎస్టేట్‌తో అవన్నీ కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట మార్పిడి కోసం రైతులు పూనుకోవాలని, మిల్లెట్స్, ఆకు కూరలు లాంటి పంటలు పండించాలని సూచించారు. **ప్రయివేటు మోజు వద్దు** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్ద రైతు.. వ్యవసాయం గురించి ఆయనకు తెలిసినంతగా ఎవరికీ తెలియకపోవచ్చని, ఆయన వ్యవసాయశాఖ మంత్రిగా ఉండటం మన అదృష్టమని ముఖ్యమంత్రి అన్నారు. పంట మార్పిడి కోసం కృషి చేయాలని బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ప్రధానిని కలుస్తామన్నారు. మహిళల కోసం సోదరుడిగా నిలబడుతానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అత్యుత్తమ శిక్షణ పొందిన టీచర్లు లక్ష మందికిపైగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రక్షాళన చేసే బాధ్యత తీసుకున్నామని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ప్రారంభిస్తున్నామని చెప్పారు.నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రారంభించడమే కాకుండా విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ప్రయివేట్ మోజులో పడొద్దు.. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఇంజినీరింగ్ పూర్తి చేస్తే ఉద్యోగం వస్తుందన్న గ్యారెంటీ లేదు కానీ ఏటీసీ (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు)లో చదువుకుంటే ఉద్యోగం కల్పించే బాధ్యత తనది అని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఏటీసీల్లో చదివే విద్యార్థులకు ప్రతినెలా రూ.2వేల చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తామని తెలిపారు.**సిద్దిపేటలో అవకాశం ఇవ్వాలి** 2029లోనూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి రాబోతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ గెలవాలని, ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యేను మంత్రిని చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటను 1984 నుంచి ఒకే కుటుంబం పాలిస్తోందని ఒక్కసారి ఇతరులకు కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రాజెక్టుల విషయంలో బీఆర్‌ఎస్‌లా తాము వ్యవహరించడం లేదని, నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు నిర్వాసితులను ఒప్పించాకే పనులు ప్రారంభించామని తెలిపారు."మూసీలో మీ మొసలి కన్నీరు ప్రజలు అర్థం చేసుకోవడం లేదనుకుంటున్నారా? అభివృద్ధి జరగకుండా అడ్డం పడుకుంటామంటే ఊరుకుంటామా? ముఖ్యమంత్రినై సిద్దిపేటకు రాలేదా? 2029లో మళ్లీ గెలిచి సిద్దిపేటకు వస్తామ"ని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో రాజకీయంగా తనకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. కానీ వారి నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ నిజాయితీ నిరూపించుకుంటున్నామని చెప్పారు. నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పనులు తాను ముఖ్యమంత్రి అయ్యాకే ప్రారంభమయ్యాయని చెప్పారు. నిధుల విషయంలో తానేమీ వివక్ష చూపడం లేదని స్పష్టం చేశారు.కావాలంటే.. 2014 నుంచి 2023 వరకు కొడంగల్‌కు ఎన్ని నిధులు ఇచ్చారు? తామొచ్చాక ఈ ప్రాంతానికి ఎన్ని నిధులు ఇచ్చామో లెక్కలు తీద్దామని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. పేదల కోసం పని చేస్తాం తప్ప రాజకీయ నాయకుల కోసం తాము పని చేయబోమని చెప్పారు. తనకు వ్యవసాయం తెలుసని, చీడపురుగులకు ఏ మందు వేయాలో బాగా తెలుసునని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహ, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# హైదరాబాద్‌ను మించి.. అమరావతి!

(మొదటి పేజీ తరువాయి)

సంస్కరణలు అందిపుచ్చుకుని1991లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకున్నాం. అదేదిశగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను వ్యవసాయ ఆధారిత రాష్ట్రం నుంచి పారిశ్రామిక, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అడుగులు వేశాం. ఐటీకి సూచికగా సైబర్ టవర్స్‌ను నిర్మించాం. 'నాలెడ్జ్ ఎకానమీ' భవిష్యత్తుని ముందుగానే అంచనా వేసి ఐటీ రంగాన్ని ప్రోత్సహించాం. దీంతో బెంగుళూరు, చెన్నైలాంటి నగరాలను వదలి అంతర్జాతీయ సంస్థలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో అడుగుపెట్టాయి. అప్పట్లో నేను సెల్‌ఫోన్ గురించి మాట్లాడితే పంపుసెట్ల గురించి మాట్లాడాలని విమర్శించారు. జీనోమ్ వ్యాలీ ఏర్పాటు, ఐఎ?సబీ స్థాపన, ఫార్మా రంగంలో రెండు తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో నిలవడం కూడా అప్పటి నిర్ణయాల ఫలితమే. కరోనా సమయంలో హైదరాబాద్ నుంచి ప్రపంచానికి వ్యాక్సిన్ సరఫరా జరగడం ఈ ఎకోసిస్టం విజయానికి నిదర్శనం.**వైసీపీ హయాంలో..** వైసీపీ హయాంలో ఏపీ బ్రాండ్ పూర్తిగా తుడిచి పెట్టుకుపోయింది. 2024లో తిరిగి అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రమంతా సర్వనాశనం అయింది. విభజన సమయం కంటే దారుణంగా రాష్ట్ర పరిస్థితి తయారైంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనపై వేగంగా నిర్ణయాలు తీసుకున్నాం. ప్రస్తుతం పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ ముందంజలో ఉంది. ఇప్పటి వరకు దాదాపు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చాం. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి అత్యంత కీలకం. గోదావరిలో భారీ వరదలు వచ్చినా తట్టుకునేలా దీన్ని నిర్మిస్తున్నాం. 2019 నాటికి 72 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేశాం. తర్వాత కాలంలో వైసీపీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతింది. ఇప్పుడు మళ్లీ రూ.1000 కోట్ల వ్యయంతో పనులు చేపట్టాల్సి వస్తోంది. త్వరలో ఈ ప్రాజెక్టును పూర్తిచేసి ఇతర రాష్ట్రాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాం. అలాగే రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తూ, విశాఖలో గూగుల్, రిలయన్స్ సహా డేటా సెంటర్లు ఏర్పాటు చేయనున్నాం.**గ్రీన్ ఎనర్జీలో ఏపీ నెంబర్ 1** భవిష్యత్ సాంకేతికతలో కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటం, డ్రోన్స్, స్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకం. వీటికి అనుగుణంగా డ్రోన్ సిటీలు, స్పేస్, ఎలక్ట్రానిక్స్ హబ్‌లను అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక ఇంధనాలు విద్యు త్ రంగాన్ని ప్రభావితం చేస్తాయి. తక్కువ ఖర్చుతో విద్యుత్ అందించడమే లక్ష్యం. ప్రస్తుత పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఇంధన కొరతలు, ముఖ్యంగా ఎల్పీజీ కొరత నేపథ్యంలో పీఎన్జీ ప్రాధాన్యం పెరిగింది. దక్షిణ భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ఏపీ అగ్రస్థానంలో నిలుస్తుంది.**తిరుమలలో ఏఐ సాంకేతికత** తిరుమలలో ఏఐ సాంతికేతికతను వినియోగించి దర్శనాల సామర్థ్యాన్ని 15--20 శాతం పెంచనున్నాం. ప్రసాదాల తయారీలో వినియోగించే పదార్థాలను ఆధునిక ప్రయోగశాలల ద్వారా నిరంతరం పరీక్షిస్తున్నాం. గతంలో ఉన్నట్లుగా కల్తీ నెయ్యి సమస్యలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నాం. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేలా 'డిజిటల్ హెల్త్ రికార్డులు' రూపొందిస్తున్నాం. భవిష్యత్తులో ఏఐ డాక్టర్ సేవలు అందుబాటులోకి తీసుకురానున్నాం. రైతులకు ఏఐ ఆధారిత సేవలు అందించి వ్యవసాయాన్ని ఆధునికీకరించనున్నాం. ఉద్యాన, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఎగుమతులను పెంచాలని యువ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నాం. రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు.. 15 శాతం స్థిర వృద్ధి రేటు సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. భవిష్యత్తులో జనాభా అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని 'పాపులేషన్ మేనేజ్‌మెంట్'పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.**పీపీపీతోనే అభివృద్ధి** పీపీపీ మోడల్ ద్వారా మౌలిక వసతుల అభివృద్ధి సాధ్యమైందని సీఎం చంద్రబాబు తెలిపారు. "పీపీపీ విధానంలో చేపట్టిన జేగురుపాడు విద్యుత్ ప్రాజెక్టు వంటివి విజయవంతమయ్యాయి. గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రహదారులు, ఎయిర్‌పోర్టులు వంటివి దేశ అభివృద్ధికి దోహదపడ్డాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం అరకు కాఫీని ప్రపంచ మార్కెట్లో ప్రమోట్ చేయడానికి 'నాంది' ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రస్తుతం దీనిని గ్లోబల్ స్థాయిలో ప్రోత్సహించేందుకు ఆనంద్ మహీంద్ర లాంటి ప్రముఖులు ముందుకు వస్తున్నారు. పేదల ఆర్థిక, సామాజిక పురోగతికి పీ4 కార్యక్రమం కీలకం. 'గివ్ బ్యాక్ టు సొసైటీ' భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలి." అని సీఎం పిలుపునిచ్చారు.

## ఖమ్మం, ప్రజల జీవితాలను మెరుగుపరిచే.. పీపుల్స్ బడ్జెట్..!

**ఖమ్మం,మన జనప్రగతి మార్చి 22:** రాష్ట్ర ప్రజల జీవనస్థితిగతులను మెరుగుపరిచే పీపుల్స్ బడ్జెట్ ను ప్రవేశపెట్టామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఆర్థిక ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా బడ్జెట్ను రూపొందించినట్లు చెప్పారు. బడ్జెట్ కేటాయింపులు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో పుట్టడం తమ అదృష్టం అన్న భరోసాను ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తుందన్నారు.ఈ బడ్జెట్ సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదని, ప్రజల జీవనస్థితి గతులు మెరుగుపడేలా ప్రజల చుట్టూ తిరిగే అంకెలుగా ప్రస్తావించారు. కులం, మతం, ప్రాంతం భేదం లేకుండా రాష్ట్రంలో అందరికీ ఇందిరమ్మ జీవిత బీమా పథకం వర్తింప చేస్తామని, రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలకు జీవిత బీమా అందిస్తామని తెలిపారు. మన పిల్లలే రేపటి సంపద, వారి భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా భావించి వారంలో ఆరు రోజులు పౌష్టిక ఆహారం అందిస్తున్నామన్నారు. యుక్త వయసులో సరైన నిర్ణయాలు తీసుకునేందుకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టినట్లు తెలిపారు.వారం వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తామని , ఈ సంవత్సరం కూడా నియోజకవర్గానికి 1000 ఇందిరమ్మ ఇండ్లు చొప్పున మంజూరు చేస్తున్నాం అన్నారు. పని లేని వారికి పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఉద్యోగస్తుల కుటుంబాలకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులు. ప్రభుత్వ ఉద్యోగికి ప్రమాదం జరిగితే 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమా అమలు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో 68,89,955 పట్టాదారులకు 3446.94 కోట్లు రైతు భరోసా కింద విడుదల చేశామని, రేపటినుండి 45 రోజుల్లో మూడు విడతల్లో రైతుల అందరి అకౌంట్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయని పేర్కొన్నారు.ప్రపంచీకరణకు అనుగుణంగా మన బిడ్డలకు నైపుణ్యం నేర్పేందుకు స్కిల్ యూనివర్సిటీని స్థాపించాం, ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను నెలకొల్పుతున్నాం. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో చదువుకునే విద్యార్థులకు రూ.2000 స్కాలర్షిప్ అందించబోతున్నా మన్నారు. విదేశాల్లో మన బిడ్డలకు ఉపాధి కోసం సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్మెంట్ ప్రవేశపెట్టామన్నారు.ఈ సంవత్సరం కొత్తగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో 14 వేల బెడ్స్ అందుబాటులోకి వస్తాయని భట్టి విక్రమార్క వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి హామ్ మోడల్ ద్వారా రూ .13,500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. జిడిపిలో దేశంలోనే రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచేందుకు క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని తీసుకువచ్చాం అన్నారు.గిరిజనుల భూములు సాగులోకి తీసుకువచ్చేందుకు 100% సబ్సిడీతో ఇందిరా సౌర గిరి జల వికాసం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్‌లో కొనసాగే పరిస్థితి లేదు

**జగిత్యాల,మన జనప్రగతి మార్చి 22:** కాంగ్రెస్ పార్టీలో తాను ఇకపై కొనసాగే పరిస్థితి లేదని సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగే పరిస్థితులు లేవని, ఈ నెల 25న సభ్యత్వానికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. 20నెలలుగా జగిత్యాలలో జరుగుతున్న పరిణామాలు తనను ఈ నిర్ణయానికి తీసుకొచ్చాయని, మానసిక క్షోభను అనుభవించానని తెలిపారు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోవడం బాధాకరమని, అయినప్పటికీ తన సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో పార్టీ వీడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. శాసన మండలిలో ఒంటరి పోరాటం చేశానని, ప్రస్తుతం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల పక్షాన నిలబడి పోరాడినట్టు గుర్తు చేశారు.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం వల్ల పరిస్థితులు క్లిష్టంగా మారాయని తెలిపారు. పార్టీ కార్యకర్తల హక్కులను కాలరాస్తున్నారని, గౌరవం లేని చోట కొనసాగడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఈ నెల 25న బండారి గార్డెన్‌లో అభిమానులు, శ్రేయోభిలాషులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. తనకు జరిగిన అన్యాయంలో ఎమ్మెల్యే పాత్ర కూడా ఉందని ఆరోపించారు. ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణంలో జాప్యం వల్ల ఉత్తర తెలంగాణకు కరువు ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఈ ప్రాజెక్టును విస్మరించడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో తన స్వేచ్ఛకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటున్నానని, ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. జగిత్యాలతో తన అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు.

# కేంద్రమంత్రులతో మోడీ కీలక భేటీ

(మొదటి పేజీ తరువాయి)

భారత్‌లో గ్యాస్ నిల్వలు, విద్యుత్, ఎరువులు సరిపోను ఉన్నాయా? లేదా? అనే అంశంపై కేంద్ర మంత్రులతో ఆదివారం ప్రధాని ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అత్యవసరాలైన గ్యాస్, విద్యుత్, ఎరువుల పంపిణీలో అంతరాయం లేకుండా చూడాలని మోడీ సూచించారు.మూడు వారాలకు పైగా జరుగుతున్న పశ్చిమాసియా యుద్ధం ప్రభావంతో భారత్ ఇంధన కొరత, గ్యాస్ సరఫరాపై అనిశ్చితి నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. దేశ ప్రజల్లోని భయాలను తొలగించాలనే ఉద్దేశంతో ప్రధానంగా ఇంధన భద్రత, సరిపోను నిల్వలు ఉండేలా చూసుకోవడం, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమనించడం వంటి వాటిపై దృష్టి సారించారు.

# మూసీని శుద్ధి చేయండి...ఇండ్లు కూల్చొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. నది పుట్టుక నుంచి చివరి వరకు సమగ్రంగా శుద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రైతులకు, ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనం అందించాలంటే ఇది తప్పనిసరి అని పేర్కొన్నారు. మూసీ నది అంటే కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాదన్నారు. ఇది వికారాబాద్ జిల్లా నుంచి ప్రారంభమై, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల మీదుగా ప్రవహించి చివరికి కృష్ణా నదిలో కలుస్తోందని తెలిపారు.దాదాపు 240 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ నది పక్కన వేలాది మంది రైతులు పంటలు పండిస్తున్నారని గుర్తు చేశారు. పెరుగుతున్న కాలుష్యం కారణంగా ఈ నది నీటితో పండుతున్న పంటలు కూడా విషపూరితంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇది రైతులు, వినియోగదారుల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు ఉందని తెలిపారు. అందుకే ఈ ప్రాజెక్టును శుద్ధి చేయడం కాకుండా మన భవిష్యత్తుకు పెట్టుబడి అని తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు మొదట రూ.5,000 కోట్లు అని చెప్పారనీ, కొన్ని రోజుల్లోనే రూ.7,000 కోట్లకు పెంచారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టుల వ్యయంపై స్పష్టత లేదని విమర్శించారు. 12 మీటర్ల నుంచి 50 మీటర్ల వరకు బఫర్ జోన్ పెంచాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందన్నారు.

# శతృవుల నౌకలు తప్ప అన్నింటినీ అనుమతిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

లేకుంటే ఇరాన్‌లోని పవర్‌ప్లాంట్లపై దాడి చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన కొన్ని గంటల్లోపే ఇరాన్ ఈ ప్రకటన చేసింది.ఐక్యరాజ్యసమితి ప్రతినిధితో ఇరాన్ ఈ విషయాన్ని వెల్లడించింది. దీంతో ఇంతకాలం హోర్ముజ్ జలసంధి విషయంలో అనుసరించిన వైఖరిలో ఇరాన్ కాస్త మెత్తబడ్డట్లు కనిపిస్తోంది. ఈ ప్రకటన ప్రకారం ఇరాన్ శతృదేశాలతో సంబంధం లేని నౌకల్ని ఇకపై హోర్ముజ్ నుంచి అనుమతిస్తారు. దీనికోసం భద్రత, రక్షణ కోసం ఇరాన్ సహకారం పొందాల్సి ఉంటుందని ఇంటర్నేషనల్ మ్యారిటైమ్ ఆర్గనైజేషన్‌లో ఇరాన్ ప్రతినిధి అలీ మౌసావి తెలిపారు. అవసరమైతే ఈ విషయంలో నౌకల రక్షణ కోసం ఐక్యరాజ్యసమితితో కలిసి పని చేస్తామని వెల్లడించారు. గల్ఫ్ తీరంలో నౌకాయన సిబ్బంది రక్షణ కోసం సహకరిస్తామని, దీనంతటికీ ఇరాన్ మీద శతృదేశాలు దాడులు చేయడమే కారణమని అన్నారు.దౌత్యమార్గం తమ మొదటి ప్రాధాన్యమని, అయితే, ఉద్రిక్తతలు తగ్గాలంటే పరస్పర విశ్వాసం, నమ్మకం అవసరమని ఆయన అలీ మౌసావి వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా దాడులు చేసిన తర్వాత నుంచి హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. ఒక్క చుక్క ఆయిల్ కూడా ఈ మార్గంలో అమెరికా, ఇజ్రాయెల్‌లకు వెళ్లనిచ్చేది లేదని తెలిపింది.

# రైతుబంధు పాలన పోయి.. రాబందుల పాలన వచ్చే...


(మొదటి పేజీ తరువాయి)

నాలుగు రోజులుగా మార్కెట్ యార్డులో ఉంటున్నా ఆయన సోయాబీన్ పంటను కొనడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు ఇట్లాగే పంటను కొనకుండా వేధిస్తే, ఆయనకు మరణం తప్ప మరోమార్గం లేదని రోదించారని వివరించారు.రుణమాఫీ కాక, రైతుభరోసా రాక, అప్పుల బాధ తీవ్రమై మూడు రోజుల క్రితం గణపతి ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదనీ, ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యనే అని తెలిపారు.

# తొలివిడత రైతుభరోసా రూ.3446.94 కోట్లు

**హైదరాబాద్,మన జనప్రగతి మార్చి 22:** రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పథకంలో భాగంగా తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వం రూ.3,446.94 కోట్లను విడుదల చేసింది. ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం రైతుల ఖాతాల్లో ఆ డబ్బులు జమ కానున్నాయి. అయితే, తొలి విడతలో భూమి ఉన్న ప్రతి రైతుకూ ఒక ఎకరా వరకు(మొత్తం 57,44,907.19 ఎకరాలు) మాత్రమే ఇది వర్తించనున్నది. దీంతో 68,89,955 మంది రైతులకు లబ్ధిచేకూరనున్నది.ఏప్రిల్ రెండో వారంలో రూ.2,650 కోట్లు, మూడో విడతలో రూ.2,760 కోట్లను విడుదల చేయనున్నది. రెండో విడత పూర్తయ్యే సరికి 70 నుంచి 80 శాతం రైతులకు రైతు భరోసా పూర్తికానున్నది. అత్యధికంగా నల్లగొండ జిల్లాలోని 5,22,313 మంది రైతులకు 268.57 కోట్ల రూపాయల లబ్ది చేకూరనున్నది. అత్యల్పంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 24,935 మంది రైతులకు 10.43 కోట్లు విడుదల కానున్నాయి.

# నేడు అసెంబ్లీలో వీవీపీ బిల్లు



**హైదరాబాద్,మన జనప్రగతి మార్చి 22:** రెండు రోజుల విరామానంతరం రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం తిరిగి ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు ఆరంభమయ్యే సభలో స్పీకర్ తొలుత ప్రశ్నోత్తరాలను చేపట్టనున్నారు. అత్యంత కీలకమైన తెలంగాణ వైద్య విధాన పరిషత్ (వీవీపీ) బిల్లు సభ ముందుకు రానుంది. ప్రశ్నోత్తరాల్లో పురపాలక, పట్టణాభివృద్ధి, రవాణా, రోడ్లు, భవనాలు, ఎస్సీల అభివృద్ధి, మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమం, విద్య, పరిశ్రమలు, వాణిజ్యం, హోం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన వివిధ అంశాలపై సభ్యులు ప్రశ్నలు వేయనున్నారు.అనంతరం రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన వార్షిక నివేదిక (2018-19)ను మంత్రి జూపల్లి కృష్ణారావు సభలో ప్రవేశపెట్టనున్నారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను సెకండరీ హెల్త్‌కేర్ సర్వీసెస్‌గా మార్చిన నేపథ్యంలో సంబంధిత బిల్లును వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెడతారు. ప్రభుత్వ ఉద్యోగుల అపాయింట్‌మెం ట్లు, సిబ్బంది హేతుబద్దీకరణ బిల్లును ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెడతారు. ఆ తర్వాత 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై చర్చను స్పీకర్ ప్రారంభిస్తారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
23 -03-2026

# మార్చి 30 నుండి నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు తిరుమల శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు



**తిరుమల మన జనప్రగతి మార్చి 22:-**తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 30 నుండి ఏప్రిల్ 01 తేదీ వరకు మూడు రోజులపాటు సాలకట్ల వసంతోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి.ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించడం ఆనవాయితీ. మార్చి 30వ తేదీన ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామివారు నాలుగు మాడవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఇక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు.రెండవరోజు మార్చి 31న శ్రీ భూ సమేత శ్రీ మలయప్పస్వామివారు ఉదయం 8 నుండి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు.చివరిరోజు ఏప్రిల్ 01న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారితో పాటుగా శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సాయంకాలానికి ఆలయానికి చేరుకుంటారు.ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. కాగా ప్రతి రోజు సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు.వసంత ఋతువులో శ్రీ మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని పేరు ఏర్పడింది. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను కూడా నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ.వసంతోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో మార్చి 30 నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు మూడురోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను, మార్చి 31న అష్టదళ పాద పద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.

# పటాన్చెరులో శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**పటాన్ చెరువు మన జనప్రగతి మార్చి 22:-** నియోజకవర్గంలో శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ నెల మార్చి 25 నుండి మార్చి 29 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి సందర్భంగా జరిగే ఈ బ్రహ్మోత్సవాలలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, శంకర్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, పృధ్వీరాజ్, జీూజ అశోక్, కొమరగూడెం వెంకటేష్, రాము గుప్తా, కుంచళ్ళ రమేష్, గోలి మల్లేష్, సూర్య ప్రకాష్ బిట్టు, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తైక్వాండో బెల్ట్ పోటీలు ప్రారంభం



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మార్చి 22:-** కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలోకిడ్స్ వరల్డ్ పార్క్ లో ఈపోటీలు నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ పోటీల ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్. శంకర్ శర్మ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మార్షల్ ఆర్ట్స్ లో యోగా, ధ్యానం, ప్రాణాయామం ఉంటుందని దీని వల్ల విద్యార్థులకు ఎంతో మేలన్నారు. ప్రాణాయమం వల్ల ఏకాగ్రత ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకోవడం భాదకరం అన్నారు. ప్రతికూల పరిస్థితులను విద్యార్థులు ఎదుర్కోవాలంటే క్రీడల్లో పాల్గొనాలని డాక్టర్. శంకర్ శర్మ సూచించారు. దీంతో ఓటమిని తట్టుకునే శక్తి వస్తుందన్నారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ పేద క్రీడాకారులకు తైక్వాండో కిట్లను అందజేశారు.ఈకార్యక్రమంలో తైక్వాండో శిక్షకులు వెంకటేశ్వర్లు, టీ. తేజ తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్‌లోనే ఆధార్ డౌన్‌లోడ్!

## కొత్త సేవతో క్షణాల్లో ఇ-ఆధార్ అందుబాటులోకి....

**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి మార్చి 22:-** భారత ప్రభుత్వానికి చెందిన యు ఐ డి ఏ ఐ ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది. డిజిటల్ సేవలను విస్తరించే క్రమంలో, ఇప్పుడు వాట్సాప్ ద్వారా ఇ-ఆధార్‌ను క్షణాల్లో డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సేవను కేంద్ర ప్రభుత్వ పౌర సేవల వేదిక అయిన మై గవర్నమెంట్ తో కలిసి ప్రారంభించారు. ప్రస్తుతం ఆధార్ కార్డు అనేక ప్రభుత్వ, ప్రైవేట్ సేవల కోసం తప్పనిసరిగా ఉపయోగపడుతున్న నేపథ్యంలో, ప్రజలు సులభంగా మరియు వేగంగా తమ ఆధార్‌ను పొందేందుకు ఈ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇంటి వద్ద నుంచే మొబైల్ ఫోన్ ద్వారా వాట్సాప్‌లో కొన్ని సులభమైన దశలను అనుసరించడం ద్వారా ఇ-ఆధార్‌ను వెంటనే పొందవచ్చు.ఈ సేవను వినియోగించాలంటే ముందుగా మీ మొబైల్ నంబర్ ఆధార్‌తో అనుసంధానించబడి ఉండాలి. అలాగే ప్రభుత్వ డిజిటల్ డాక్యుమెంట్ వాలెట్ అయిన డిజి లాకర్ లో యాక్టివ్ ఖాతా ఉండాలి. అదనంగా, మీ 12 అంకెల ఆధార్ నంబర్ తెలిసి ఉండాలి. వాట్సాప్ ద్వారా ఇ-ఆధార్ పొందేందుకు, మై గవర్నమెంట్ హెల్ప్‌డెస్క్ నంబర్ +91-90131-51515 ను మీ మొబైల్‌లో సేవ్ చేసుకోవాలి. ఆ తర్వాత వాట్సాప్‌లో "ఎఱ" అని మెసేజ్ పంపాలి. అందులో కనిపించే ఎంపికలలో డిజి లాకర్ సేవలు ను ఎంచుకుని, మీ ఆధార్ నంబర్ నమోదు చేసి ఓటిపి ద్వారా ధృవీకరణ పూర్తి చేస్తే, వెంటనే ఇ-ఆధార్ పిడిఎఫ్ రూపంలో మీ ఫోన్‌కు అందుతుంది. ఈ సేవ పూర్తిగా ఉచితం కాగా, డౌన్‌లోడ్ చేసిన ఇ-ఆధార్ చట్టబద్ధంగా అన్ని చోట్ల ఉపయోగించుకోవచ్చు అని అధికారులు తెలిపారు. ప్రజలకు సులభతరం, వేగవంతమైన సేవలను అందించడమే లక్ష్యంగా ఈ కొత్త సదుపాయాన్ని ప్రారంభించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# రాష్ట్రంలో ప్రతిరోజూ పండుగే:మంత్రి సవిత

## అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

## నూజివీడులో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రులు సవిత, కొలుసు పార్థసారథి





**నూజివీడు మన జనప్రగతి మార్చి 22:-** సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రంలో ప్రతి రోజూ పండగేనని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత ఆనందం వెలిబుచ్చారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. వడ్డెర్లను ఎస్టీలో చేర్చే విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఏలూరు జిల్లా నూజివీడులో ఆదివారం జరిగిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బ్రిటీషర్ల దాష్టీకాలను ఎదిరించి... మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన యోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. ఓబన్న చేసిన పోరాటాన్ని ముందు తరాలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు సంకల్పించారన్నారు. దీనిలో భాగంగా ఓబన్న జయంతిని అధికారికంగా, రాష్ట్ర పండుగగా నిర్వహించాలని శాశ్వత జీవో జారీచేశారన్నారు. గత సంవత్సరం గుంటూరులో, ఈ ఏడాది అనంతపురంలో ఓబన్న జయంతిని అధికారికంగా జరుపుకున్నామన్నారు. నూజివీడులో వడ్డే ఓబన్న విగ్రహం ఆవిష్కరించడం అభినందనీయమని మంత్రి సవిత కొనియాడారు.


**ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యం**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సవిత తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిందన్నారు. ఉగాది సందర్భంగా నిరుద్యోగ యువతకు మంత్రి నారా లోకేశ్ శుభవార్త చెబుతూ, జాబ్ క్యాలెండర్ విడుదల చేశారన్నారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ పథకాలతో ఎక్కువగా లబ్ధి పొందేది బీసీలేనని మంత్రి స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రంలో ప్రతి రోజూ పండుగ వాతావరణమే ఉంటోందన్నారు. బీసీలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వాలవేనన్నారు. బీసీ రక్షణ చట్టం తుది ముసాయిదా సిద్ధమైందని, త్వరలోనే ఈ చట్టాన్ని అమలు చేయనున్నామని తెలిపారు.

**వడ్డెర్లకు చంద్రన్న వెన్నుదన్ను**

వడ్డెర్ల సామాజిక వర్గీయులకు అన్నివిధాలా సీఎం చంద్రబాబు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. వడ్డెరలకు మైనింగ్ లీజుల్లో 15 శాతం రాయితీ కల్పించామన్నారు. వడ్డెరలకు మైనింగ్ లీజు రిజర్వేషన్లు రద్దు చేసిన ఘనుడు జగన్ అని విమర్శించారు. వడ్డెర్లను ఎస్టీలో చేర్చే విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు నూజివీడుకు వచ్చిన మంత్రి సవితకు కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. భారీ ర్యాలీ నిర్వహించి, గజమాలతో సత్కరించి అడుగడుగునా బ్రహ్మరథం పట్టాయి. మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి స్వాతంత్ర సమర యోధుడు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని మంత్రి సవిత ఆవిష్కరించారు. వడ్డెర్ల డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఈశ్వరరావు, డైరెక్టర్లు, ఉమ్మడి కృష్ణా జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘ ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వడ్డెర సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇండక్షన్ స్టవ్, సోలార్, ఎలక్ట్రిక్ కుక్కర్‌లు ప్రజలు వినియోగించే విధంగా చూడండి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.





**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మార్చి 22:-** జిల్లాలో గ్యాస్ వినియోగం తగ్గించి ఇండక్షన్ స్టవ్, సోలార్, ఎలక్ట్రిక్ కుక్కర్ లాంటివి ప్రజలు వినియోగించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.ఆదివారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయం నుండి ఎల్పిజి గ్యాస్ అంశం పై డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్యాస్ కొరత ఏర్పడిన సందర్భం వచ్చినట్లు ఐయితే ప్రజల అవసరాలను తీర్చడానికి జిల్లాలో ఇండక్షన్ స్టవ్, సోలార్, ఎలక్ట్రిక్ కుక్కర్ ల సరఫరా ఏ మాత్రం ఉందనే సమాచారం తో ప్రత్యేక ప్రణాళిక ఉండాలన్నారు. హైదరాబాద్ మరియు బెంగళూరులో ఉన్న తయారీ కంపెనీలు మరియు వాటి సరఫరా సామర్థ్యం గురించిన వివరాలు సేకరించాలని కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ ను కలెక్టర్ ఆదేశించారు.ఎందుకంటే మనకు ఇంటి ఇంటికి పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా కూడా లేదని, కేవలం ఈ ప్రత్యామ్నాయ పద్ధతులు మాత్రమే ఉన్నాయన్నారు. గ్యాస్ సరఫరా కంటే ముందు, కిరోసిన్ ను వంట ఇంధనంగా వాడేవారన్నారు. అందుకు గాను కిరోసిన్ స్టౌవ్‌ల డేటా కూడా కావాలన్నారు. కిరోసిన్ స్టౌవ్‌ల డేటా కూడా సిద్ధం చేసి ఇవ్వాలని కలెక్టర్ కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ ను ఆదేశించారు. ఒకవేళ ప్రభుత్వం కిరోసిన్ ను సరఫరా చేయడానికి సిద్ధంగా ఉంటే, మన దగ్గర డేటా ఉండాలన్నారు. గ్యాస్ వాడకాన్ని తగ్గించి సోలార్ కుక్కర్లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు, ఇండక్షన్ స్టౌలు లాంటి పరికరాలను పంపిణీ చేసే ప్రణాళికను సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కి కలెక్టర్ సూచించారు. రాబోయే సమావేశం కోసం ప్రస్తుతం ఉన్న గ్యాస్ సరఫరా మరియు కొరత పరిస్థితి, గ్యాస్ వినియోగాన్ని తగ్గించడానికి జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు, సోలార్ కుక్కర్లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు, ఇండక్షన్ స్టౌలు లాంటి పరికరాల ధరలు, ఏజెన్సీల వద్ద వాటి లభ్యత మరియు ఇంకా ఎంత బడ్జెట్ అవసరమవుతుందనే వివరాలు అన్ని టిని క్రోడీకరించు కొని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వంట గ్యాస్ ను ఏ విధంగా పొదుపు చేసుకోవచ్చు , ప్రత్యామ్నాయ పద్ధతులు ఏమిటి అన్న విషయాలు తెలియజేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డి పి ఓ భాస్కర్, డి సి ఎస్ ఓ రాజా రఘువీర్ , ఆర్డిఓ సందీప్ కుమార్, ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫీసర్ డానియల్ , ఫుడ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు , ఏ ఎస్ ఓ వెంకటరాజు , గూడూరు , పత్తికొండ , ఆలూరు, కర్నూలు సిపిడి టిలు తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న సన్నిధిలో అర్చకుల గోల..భక్తుల్లో ఆగ్రహం ఉధృతి..!

- అంజన్న ఆలయంలో హారతి పోరు..జనాలు సంక వైపు ఎదురుచూపులు.!
- హారతి పల్లెం డబ్బులపై ప్రధాన,ఉప ప్రధాన అర్చకుల మధ్య వివాదం
- నైవేద్యం ఆలస్యం..ప్రసాదం లేక భక్తుల్లో ఆగ్రహం
- అవినీతి ఆరోపణలు..దేవాదాయ శాఖ విచారణకు




**పులివెందుల స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి మార్చి 22:-** జిల్లాలోని ప్రసిద్ధ క్షేత్రాలలో ఒకటైన గండి వీరాంజనేయ స్వామి ఆలయం లో అర్చకుల వ్యవహారం తీవ్ర విమర్శలకు గురవుతోంది.హారతి పల్లెం డబ్బుల విషయంలో ప్రధాన,ఉప ప్రధాన అర్చకుల మధ్య తలెత్తిన వివాదం ఆలయ నిర్వహణను గందరగోళంలోకి నెట్టింది.ఆలయంలో అమావాస్య నుంచి పౌర్ణమి వరకు హారతి పల్లెం కానుకలు ఉప ప్రధాన అర్చకుడు,పౌర్ణమి నుంచి అమావాస్య వరకు ప్రధాన అర్చకుడు తీసుకునేలా ఒప్పందం ఉన్నట్లు తెలుస్తోంది.గురువారం ఉదయం అమావాస్య ముగిసి పాడ్యమి ప్రారంభమైన సందర్భంగా హారతి పల్లెం తనకివ్వాలని ఉప ప్రధాన అర్చకుడు కోరగా...ప్రధాన అర్చకుడు నిరాకరించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈ వివాదంతో ఉప ప్రధాన అర్చకుడు అక్కడి నుంచి వెళ్లిపోగా,ప్రధాన అర్చకుడు ఆలయ తాళాలు మరో అర్చకుడికి అప్పగించి సెలవుపై వెళ్లిపోవడం పరిస్థితిని మరింత దిగజార్చింది.తాళాలు తీసుకున్న అర్చకుడు ఆలయాన్ని తెరిచి నిత్య కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ,నైవేద్యం సమయానికి సమర్పించకపోవడం భక్తుల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది. ఉదయం 6 గంటలకు జరగాల్సిన నైవేద్యం 11 గంటలకు ఆలస్యంగా సమర్పించబడటంతో ఆలయానికి వచ్చిన భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆలయ సిబ్బంది జోక్యంతో ఉప ప్రధాన అర్చకుడిని బుజ్జగించి నైవేద్యం పూర్తి చేయించారు. ఇదిలా ఉండగా,ఆలయ మాజీ చైర్మన్ వడ్లకుంట రాజారావు అర్చకులపై తీవ్ర ఆరోపణలు చేశారు. హారతి పల్లెం డబ్బులను హుండీలో వేయకుండా అక్రమంగా స్వాధీనం చేసుకుంటున్నారని,దీని వల్ల ఆలయ ఆదాయానికి భారీ నష్టం జరుగుతోందని విమర్శించారు.భక్తులు సమర్పించే పూలమాలలను తిరిగి దుకాణాలకు అమ్ముకుంటున్నారని కూడా ఆరోపించారు.అలాగే ఆలయ ప్రాంగణంలో అనుమతి లేకుండా తాయత్తుల విక్రయం జరుగుతోందని, అర్చకులు వేలకు వేలు జీతాలు తీసుకుంటూనే డబ్బుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు.నెలలో చెరో 15 రోజులు ఆలయాన్ని పంచుకొని నిర్వహించడం కూడా సరైన విధానం కాదని ప్రశ్నించారు.ఈ ఘటనలతో ఆలయ ప్రతిష్ట దెబ్బతింటోందని,భక్తుల విశ్వాసం దెబ్బతినకుండా రాష్ట్ర దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు,భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
23 -03-2026

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి మన జనప్రగతి మార్చి 22:-**ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మార్చి 23 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు.గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## ఏప్రిల్ 27న మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి మార్చి 22 :-** ఏప్రిల్ 27న జరిగే దళిత పోరు కడప ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిరసన కార్యక్రమం తలపెట్టి ఉన్నాము రాష్ట్ర మాల మహానాడు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం జయప్రదం చేయవలసినదిగా ప్రార్థిస్తున్నామని, దళిత సంక్షేమం మరచిన రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్, ప్రధానమంత్రి యోజన పి యం ఈ జి పి పథకంలో బ్యాంకర్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న స్టేట్ బ్యాంకు అలాగే మరికొన్ని బ్యాంకుల మేనేజర్లపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మరికొన్ని ముఖ్యమైన విషయాలపై ఈ కార్యక్రమం జరుగును జై భీమ్ జై రాష్ట్ర మాల మహానాడు ఈ ఉద్యమానికి ప్రతి ఒక్కరూ సహకరించవలసినదిగా కోరుకుంటున్నామని తెలియజేసారు.

## శ్రీ శ్రీ విజయ దుర్గ అమ్మవారి వార్షిక ఉత్సవాల్లో పాల్గొన్న మరబోయిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి మన జనప్రగతి మార్చి 22:-** ఆదర్శ్ నగర్‌లో నిర్వహించిన విజయ దుర్గ అమ్మవారి వార్షిక ఉత్సవాల్లో, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రాంత ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యం, ఐశ్వర్యం కోసం ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.

## శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన




**శేరిలింగంపల్లి మన జనప్రగతి మార్చి 22:-** శిల్పారామం మాదాపూర్ లో అంజనా చౌదరి ఆధ్వర్యం లో "సృజన ఉగాది సంబరాలు" రెండవ రోజు ముగింపు కార్యక్రమంలో వడలి లక్ష్మి చే వేణువు కచేరి , డాక్టర్ ప్రసన్న రాణి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, కళింగ నర్తన తిల్లాన, జతిస్వరం, దేవ దేవం భజే, అలరులు కురియగా, తరంగం, బాల కనకయ్య, చక్కని తల్లికి, త్రిమాత కౌతం, నీల మేఘ శరీర, పలుకే బంగారమాయె న, పుష్పాంజలి, కృష్ణ శబ్దం మొదలైన అంశాలను మేధా, శ్రీ లాస్య, యుక్త, పూజ, హేమాన్య, కృతిక, వర్షిణి, సౌజన్య, ప్రియాంక, వేర్నికా, హర్షిత, విజయ మాధవి,సుష్మ, స్వాతి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.


## గిరిజన సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

● ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు పి వెంకటప్ప



**కడప మన జనప్రగతి మార్చి 22:-** గిరిజనుల సంక్షేమం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యులు వెంకటప్ప స్పష్టం చేశారు చేశారు. ఆదివారం కడప బాలాజీ నగర్ లోని యూటీఎఫ్ భవన్లో గిరిజన అభివృద్ధి సంఘం ఆత్మీయ సదస్సు సంఘం గౌరవ సలహాదారు కేంద్రీ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు వెంకటప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు వెంకటప్ప మాట్లాడుతూ గిరిజన కుటుంబాలకు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఇంటి స్థలాలు నివాస గృహాలు లేనివారికి ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. గిరిజన విద్యార్థుల కోసం గిరిజన గురుకుల పాఠశాలలు, విద్యా, వైద్యం, మౌలిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగిన ఏపీ ఎస్టి కమిషన్ అండగా ఉంటుందన్నారు. గిరిజనలు సమాజంలో గౌరవంగా హుందాగా రాజకీయంగా ఎదగాలని కోరుతూ మైదాన ప్రాంతాలలో గిరిజనుల కోసం అటవీ హక్కు చట్టం ద్వారా ఆర్ ఓ ఆర్ పట్టాలు మరియు పందుల పెంపకం కోసం సబ్సిడీ లోన్లు ఇతరత్రా మౌలిక వసతుల సదుపాయాల కోసం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కట్టుబడి ఉందన్నారు. కడప జిల్లాలో ఉన్న ప్రతి గిరిజనుడి సమస్యను పరిష్కరిస్తానని కోరుతూ గిరిజనుల సమస్య పట్ల వారి అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఈ రాష్ట్ర సలహాదారు కేద్రి సుధాకర్ మాట్లాడుతూ ఎస్టీలకు సంబంధించిన అసైన్డ్ భూములు కబ్జాలకు గురవుతున్నాయని జిల్లాలో అడవుల నుంచి వెదురు బొంగులు తీసుకొచ్చేటప్పుడు ఫారెస్ట్ అధికారులు చాలా ఇబ్బంది పెడుతున్నారని మరియు, పందుల పెంపకం దారులకు సరైన మౌలిక వసతులు కల్పించాలని భూములు బోర్లు త్రాగునీరు ఇతరత్రా మౌలిక వసతుల సదుపాయాలు కల్పించాలని కోరారు. జిల్లాలు ప్రధానంగా ఎస్టీ ఎరుకుల కులస్తులు చాలా వెనుకబడి ఉన్నారని వారికి విద్య వైద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని పరిశ్రమల శాఖ నుంచి సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని వారు కోరారు. కడప తారకరామ నగర్ లో రాములు గుడి అభివృద్ధి చేయాలని, అంగన్వాడి కేంద్రం కావాలని సీకే దిన్నె మండలంలోని గిరిజనులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వినతి పత్రాలను అందించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు శ్రావణ్ కుమార్, శ్రీనివాసులు,, హరి, తదితర నాయకులు పాల్గొన్నారు

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండిఫ డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు



**కడప మన జనప్రగతి మార్చి22:-**ఈ నెల 23 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించు కోవాలని డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు.అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు.సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమండయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారుప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## మాధవరంలో ఆధ్యాత్మిక పరిమళం

● ఏడాది కాలంగా చిన్నారులకు భగవద్గీత శిక్షణ!



**సిద్ధవటం మన జనప్రగతి మార్చి 22:-** మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ శ్రీ భద్రావతి భావనారాయణ సమేత శ్రీ సీతారాముల సంయుక్త దేవస్థానం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోంది. గత ఏడాది కాలంగా ఈ ఆలయ ప్రాంగణంలో స్థానిక చిన్నారులకు ప్రతి ఆదివారం భగవద్గీత బోధన సాగుతోంది. గురువులు రూపా వెంకటలక్ష్మి, అవ్వారు శాంతి ఎంతో నిబద్ధతతో పిల్లలకు గీతా శ్లోకాలు, వాటి అంతరార్థాలను వివరిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 26వ తేదీ నాటికి ఈ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకోనుందని వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులు 18 అధ్యాయాలలో 7 అధ్యాయాలను అనర్గళంగా చెప్పగలిగే స్థాయికి చేరుకున్నారు. కేవలం శ్లోకాలు నేర్చుకోవడమే కాకుండా, వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొని ఈ చిన్నారులు బహుమతులు సాధించడం విశేషం. చిన్న వయసు నుండే పిల్లలకు ఇలాంటి ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తున్న గురువులను, వారి కృషిని స్థానికులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## ప్రపంచ నీటి దినోత్సవం" సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు



**కడప మన జనప్రగతి మార్చి 22:-** డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు మరియు సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారి సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే చెన్నూరు మండలం దౌలతాపురం నందు ప్రపంచ నీటి దినోత్సవం" సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం". నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వినయ్ కుమార్ మార్చి 22 న ప్రపంచ జల దినోత్సవంగా నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. ప్రపంచ నీటి దినోత్సవాన్ని అంతర్జాతీయంగా పాటించాలన్న ఆలోచన, 'పర్యావరణం, ప్రగతి' అనే అంశంపై బ్రెజిల్‌లోని రియో డి జనీరియో వేదికగా 1992లో జరిగిన ఐక్యరాజ్యసమితి సమావేశంలో రూపుదిద్దుకుంది. ఇందులో భాగంగా ఏటా మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవంగా పాటిస్తున్నారు. ఈ ఏడాది "ఎవరినీ వదిలిపెట్టను" నినాదాన్ని ఐరాస ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా 2030 నాటికి ప్రతీ ఒక్కరికీ పరిశుభ్రమైన నీటిని అందజేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇక, అంతరిక్షం నుంచి చూస్తే భూమి నీలి రంగులో కనిపించడానికి కారణం నీరు. భూమిపై 75 శాతం వరకూ నీటి వనరులు ఉన్నాయి.భూగోళం మీద నీటి వనరులలో 99 శాతం ఉప్పు నీరే. ఇందులో 97 శాతం సముద్రాల్లో ఉండగా, మిగితాది నదులు, చెరువుల్లో ఉంది. తాగడానికి ఉపయోగపడే జలాలు కేవలం 1 శాతం మాత్రమే ఉన్నాయి. అందులో 0.86 శాతం చెరువులు, 0.02 శాతం నదుల్లో, మిగితా 0.12 శాతం భూగర్భ జలాలు. అంటే ప్రపంచ వ్యాప్తంగా కేవలం 0.3 శాతం ఉపయోగపడే నీరు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ వనరులే ప్రపంచవ్యాప్తంగా ఉన్న 700 కోట్ల మంది దాహాన్ని, ఇతర అవసరాలను తీరుస్తున్నాయి. భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరులతోనే ముడిపడి ఉంది.జీవం నీటితో మొదలైంది. ప్రకృతి నీటితోనే నడుస్తోంది. అభివృద్ధి జరగాలంటే నీటి వనరులు కావాలి. జీవవైవిధ్య రక్షణ, జీవం నీటితోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా ఈరోజు జరుగుతున్నదేంటి? నీటిని వృధా చేస్తూ కలుషితం చేసి విషతుల్యంగా మార్చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడిపోతుంటే, ఉన్న నీటిని వృధాగా నేల పాలు చేస్తున్నాం. నీటి వనరులను వ్యర్థాలతో కలుషితం చేసి తాగడానికి వీల్లేని విధంగా తయారుచేస్తున్నాం.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వినయ్ కుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ అక్బర్ అలీ , దశరథ రామి రెడ్డి పారా లీగల్ వాలంటీర్, న్యాయవాదులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## రామేశ్వరంలో కన్నుల పండుగగా చిన్నమ్మ, పెద్దమ్మల జాతర

● రామేశ్వరం, భక్తిప్రపత్తుల సమాహారం



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి మార్చి 22 :-**గ్రామ పొలిమేరల నుంచి నడిబొడ్డు వరకు ఎటు చూసినా చలవ పందిళ్లు, తోరణాలతో రామేశ్వరం శోభాయమానంగా కనిపిస్తోంది. గ్రామ దేవతలు చిన్నమ్మ, పెద్దమ్మల జాతరను పురస్కరించుకుని ఊరంతా ఒక పండుగ వాతావరణం నెలకొంది. ఈ పవిత్ర పర్వదినాన ప్రతి ఇంటి నుండి భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ తల్లికి ఆగతి..మొక్కు.. సమర్పించి, తమ కులదైవాల పట్ల ఉన్న అచంచల విశ్వాసాన్ని చాటుకున్నారు. బంధుమిత్రుల కలయిక ఆనందాల వేదికఈ జాతర కేవలం మొక్కుల పండుగే కాదు, ఆత్మీయ అనురాగాల వేదికగా నిలిచింది.ఆడపడుచుల ముచ్చట్లు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఆడపడుచులు, బంధువులు ఒకచోట చేరి వంటలు వండుతూ, కష్టసుఖాలను పంచుకుంటూ మాటామంతి కలపడం గ్రామీణ సంస్కృతికి అద్దం పడుతోంది. పురుషుల సరదా సంభాషణలు..మగవారు బావమరిది, అల్లుడు, మామ అంటూ వరుసలతో పలకరించుకుంటూ, విందు వినోదాల్లో మునిగితేలుతూ రావోయ్ సామి.. ఒక చుక్కేద్దాం అంటూ ఆత్మీయంగా గడుపుతున్నారు. ఇంటింటికీ దేవతల ఆశీస్సులు స్థానికుల నమ్మకం ప్రకారం, ఈ జాతర రోజున చిన్నమ్మ, పెద్దమ్మలు స్వయంగా గ్రామమంతా కలియదిరుగుతారట. గ్రామంలోని ప్రతి ఇంటి గుమ్మం వద్దకు వచ్చి, ఆ ఇల్లాలు పెట్టే నైవేద్యాన్ని స్వీకరించి, కంటికి రెప్పలా కాపాడతామని అభయమిస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. గ్రామస్తుల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందమే అందుకు నిదర్శనం.మా గ్రామానికి ఈ రోజు ఎక్కడలేని శుభం చేకూరింది. అమ్మవార్ల దయతో, చుట్టపక్కల వారందరి రాకతో మా ఇళ్లు కళకళలాడుతున్నాయి అని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సంప్రదాయబద్ధంగా, అంగరంగ వైభవంగా జరుగుతున్న ఈ జాతర రామేశ్వరం గ్రామ ఐకమత్యానికి, భక్తికి ప్రతీకగా నిలుస్తోంది.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి బాట: ఎంఆర్‌పిఎస్ నేత తిరుపతయ్య




**సిద్ధవటం మన జనప్రగతి, మార్చి 22:-** గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ప్రస్తుతం ఏర్పడిన కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు మళ్లీ అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు తిరుపతయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం సిద్ధవటం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో సిద్ధవటం - కడప ప్రధాన రహదారి తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, గుంతలమయమైన రోడ్ల వల్ల ప్రయాణికులు, వాహనదారులు నరకయాతన అనుభవించారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధిపై దృష్టి సారించిందన్నారు. ఇందులో భాగంగానే కమ్మపాలెం నుంచి పోలీస్ లైన్ క్రాస్ వరకు దెబ్బతిన్న రోడ్లను గుర్తించి, యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం కేవలం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఆయన కొనియాడారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మండల కూటమి నాయకులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
23 -03-2026

# గిరిజన సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

● ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు పి వెంకటప్ప



**కడప. మన జనప్రగతి మార్చి 22:-** గిరిజనుల సంక్షేమం కోసం,ఆయా కాలనీల అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యులు వెంకటప్ప స్పష్టం చేశారు. ఆదివారం కడప బాలాజీ నగర్ లోని యూటీఎఫ్ భవన్లో గిరిజన అభివృద్ధి సంఘం ఆత్మీయ సదస్సు సంఘం గౌరవ సలహాదారు కేంద్రీ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు వెంకటప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు వెంకటప్ప మాట్లాడుతూ గిరిజన కుటుంబాలకు పెన్షన్, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఇంటి స్థలాలు నివాస గృహాలు లేనివారికి ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. గిరిజన విద్యార్థుల కోసం గిరిజన గురుకుల పాఠశాలలు, విద్యా, వైద్యం, మౌలిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగిన ఏపీ ఎస్టి కమిషన్ అండగా ఉంటుందన్నారు. గిరిజనుల సమాజంలో గౌరవంగా హుందాగా రాజకీయంగా ఎదగాలని కోరుతూ మైదాన ప్రాంతాలలో గిరిజనుల కోసం అటవీ హక్కు చట్టం ద్వారా ఆర్ ఓ ఆర్ పట్టాలు మరియు పందుల పెంపకం కోసం సబ్సిడీ లోన్లు ఇతరత్రా మౌలిక వసతుల సదుపాయాల కోసం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కట్టుబడి ఉందన్నారు. కడప జిల్లాలో ఉన్న ప్రతి గిరిజనుడి సమస్యను పరిష్కరిస్తానని కోరుతూ గిరిజనుల సమస్య పట్ల వారి అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఈ రాష్ట్ర సలహాదారు కేంద్రి సుధాకర్ మాట్లాడుతూ ఎస్టీలకు సంబంధించిన అసైన్డ్ భూములు కబ్జాలకు గురవుతున్నాయని జిల్లాలో అడవుల నుంచి వెదురు బొంగులు తీసుకొచ్చేటప్పుడు ఫారెస్ట్ అధికారులు చాలా ఇబ్బంది పెడుతున్నారని మరియు, పందుల పెంపకం దారులకు సరైన మౌలిక వసతులు కల్పించాలని భూములు బోర్లు త్రాగునీరు ఇతరత్రా మౌలిక వసతుల సదుపాయాలు కల్పించాలని కోరారు. జిల్లాలు ప్రధానంగా ఎస్టీ ఎరుకుల కులస్తులు చాలా వెనకబడి ఉన్నారని వారికి విద్య వైద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని పరిశ్రమల శాఖ నుంచి సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని వారు కోరారు. కడప తారకరామ నగర్ లో రాములు గుడి అభివృద్ధి చేయాలని, అంగన్వాడి కేంద్రం కావాలని సీకే దిన్నె మండలంలోని గిరిజనులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వినతి పత్రాలను అందించారు. వివిధ సంఘాల ప్రతినిధులు శ్రావణ్ కుమార్, శ్రీనివాసులు, హరి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# యోగి వేమన విశ్వవిద్యాలయంలో నేక్స్ట్ జన్ జీఎస్టీ సంస్కరణలపై నేషనల్ సెమినార్



**కడప, మన జనప్రగతి, మార్చి 22:-** యోగి వేమన విశ్వవిద్యాలయం, కడపలోని డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో "నెక్స్ట్ జన్ జీఎస్టీ సంస్కరణలు (జీఎస్టీ 2.0): దక్షిణ భారత రాష్ట్రాల్లో స్థోమత, ఉపాధి, ఆరోగ్యం, స్థిరత్వం మరియు వికసిత్ భారత్ పై ప్రభావం (జిఎస్టి ఏ ఈ హెచ్ ఎస్–2ऽ26)" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ ఈనెల 24, 25 తేదీలలో నిర్వహించనున్నట్లు కన్వీనర్ డాక్టర్ పి.సరిత తెలిపారు. ఈ సెమినార్ కు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ సదరన్ రీజినల్ సెంటర్ (ఐ సి ఎస్ ఎస్ ఆర్–ఎస్ ఆర్ సి) స్పాన్సర్షిప్ అందిస్తోందన్నారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రంగంలో వస్తున్న సంస్కరణలపై అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు చర్చించుకోవడం ఈ సెమినార్ ముఖ్య ఉద్దేశమని వివరించారు. విశ్వవిద్యాలయంలోని అన్నమాచార్య సెనేట్ హాల్లో 24వ తేదీ ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ రాజశేఖర్ బెల్లంకొండ అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ కమర్షియల్ ట్యాక్సెస్ శాఖ మాజీ ప్రధాన కమిషనర్ టి. రమేష్ బాబు ప్రధాన అతిథిగా విచ్చేస్తారని చెప్పారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ పి. మోహన్ రెడ్డి కీనోట్ స్పీకర్ గా, గెస్ట్ ఆఫ్ హానర్ గా పాల్గొంటారని తెలిపారు. ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ (యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్), ప్రొఫెసర్ కె. లావణ్య లత,( పాండిచేర్రీ యూనివర్సిటీ), విశ్రాంత ఆచార్యులు ఎస్. వి. సత్యనారాయణ, (ఉస్మానియా యూనివర్సిటీ), ఆచార్య ఎ. పాట్రిక్ ( ఉస్మానియా యూనివర్సిటీ), ఆచార్య న్. ఉదయ్ భాస్కర్ (ఆదికవి నన్నయ్య విశ్వావిద్యాలయం) మొదలైన వారు టెక్నికల్ సెషన్స్ కు అధ్యక్షత వహించాబోతున్నారని వివరించారు.ముగింపు సెషన్ మార్చి 25, 2026న మధ్యాహ్నం 2:30 గంటలకు అన్నమాచార్య సెనేట్ హాల్లో జరుగుతుందన్నారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ హెడ్ ప్రొఫెసర్ పి. రఘునాథ రెడ్డి ప్రధాన అతిథిగా విచ్చేస్తారని తెలిపారు.రెండు రోజుల కార్యక్రమాల్లో యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, ఇన్ఛార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ, స్కూల్ ఆఫ్ కామర్స్, లా, మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ వై. సుబ్బరాయుడు, ప్రొఫెసర్ ఎస్. రఘునాధ రెడ్డి, ప్రొఫెసర్ జి. విజయ భారతి, డా. బి. గంగయ్య, డా. పి. వి. వరప్రభాకర్, డా. ఎస్. సుబ్బా రెడ్డి, డా. ఎస్. వి. సుబ్బా రెడ్డి డా. అమృత్ ప్రసాద్ రెడ్డి, టి. అనిల్ దేవ కుమార్, వి. వెంకట రమణయ్య, పి. రాజశేఖర్, పి. సుధీర్ కుమార్, ఎస్. అబ్దుల్ గఫ్ఫార్ పాల్గొంటారని సెమినార్ కన్వీనర్, డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ హెడ్ డాక్టర్ పి. సరిత తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు, పరిశోధకులు, విద్యా ర్థులు ఈ భాగస్వాములై వికసిత్ భారత్ దృష్టితో జీఎస్టీ భవిష్యత్తు పై చర్చల్లో పాల్గొనాలని ఆమె కోరారు.

# విత్తన గుళికలతో నవధాన్యాల సాగు భూమి సారవంతతకు నూతన దారి




**ప్రొద్దుటూరు మన జనప్రగతి మార్చి 22:-** మండలం, కామనూరు యూనిట్ పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో రైతు సాధికార సంస్థ (ఆర్ వైఎస్ఎస్) ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ మాధవి గారు పాల్గొని రైతులకు ప్రీ–మాన్సూన్ డ్రై సోయింగ్ విధానం, విత్తన గుళికల తయారీ మరియు ఘన జీవామృతం వినియోగంపై ప్రాయోగికంగా వివరించారు. ఈ సందర్భంగా రైతులు బి. వెంకటరామిరెడ్డి ,బి. ప్రభావతి వి. వెంకటసుబ్బారెడ్డి తమ పొలాల్లో ప్రతి ఒక్కరు 1.00 ఎకరం చొప్పున మొత్తం 3 ఎకరాల్లో పీఎండిఎస్ విధానాన్ని అమలు చేశారు. మొత్తం 45 కిలోల వివిధ రకాల విత్తనాలను విత్తన గుళికలుగా తయారు చేసి, 360 కిలోల ఘన జీవామృతంతో కలిపి పొలాల్లో చల్లడం జరిగింది. ఈ పీఎండిఎస్ విధానాన్ని "నవధాన్యాల సాగు"గా కూడా పిలుస్తారు. ఈ పద్ధతి ద్వారా భూమి 365 రోజుల పాటు పచ్చదనంతో కప్పబడి ఉండి, నేలలో సూక్ష్మజీవుల క్రియాశీలత గణనీయంగా పెరుగుతుంది. దీని వలన నేల సారవంతత మెరుగుపడటంతో పాటు పంటల దిగుబడులు మరియు స్థిరత్వం పెరుగుతాయి. అలాగే, వర్షాకాలానికి ముందుగానే విత్తనాలను గుళికల రూపంలో నేలలో చల్లడం వలన నేలలో ఉన్న సహజ తేమను సమర్థవంతంగా వినియోగించుకొని విత్తనాలు వేగంగా మొలకెత్తుతాయి. తక్కువ వర్షపాతం ఉన్న పరిస్థితుల్లో కూడా విత్తన గుళికలు మంచి మొలకలు ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, తక్కువ ఖర్చుతో స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అనుసరించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# కష్టపడి సాగు చేసిన పంటలు కళ్లముందే నాశనం

● అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: సిపిఐ



**గాలివీడు మన జనప్రగతి మార్చి 22:-** గాలివీడు మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గాలివీడు మండలం గోరాన్ చెరువు గ్రామం బుట్టిగారిపల్లి సమీపంలో కిరణ్ కుమార్ రెడ్డి టమోటా తోటను, అలాగే గాలివీడు గ్రామ పరిధిలోని నడింపల్లి గ్రామానికి చెందిన టి. హరికృష్ణ మామిడి తోటను సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో టమోటా, మామిడి తదితర పంటలు పూర్తిగా నాశనం కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కష్టపడి సాగు చేసిన పంటలు కళ్లముందే నాశనం కావడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టాలపై వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ఇంకా సరైన అంచనా వేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. వెంటనే అధికారులను రంగంలోకి దింపి పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు తగిన పరిహారం ప్రకటించాలని, పంట బీమా క్లెయిమ్‌లను ఆలస్యం లేకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు. అదనంగా రైతులకు ఉచిత విత్తనాలు, ఎరువులు అందించి తిరిగి సాగుకు సహకరించాలని, బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని కోరారు. రైతాంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు షజీల్ అహమ్మద్, పి. కృష్ణమూర్తి, రైతులు కిరణ్ కుమార్ రెడ్డి, టి. హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వ నమోదులో అతికారి సైన్యం ముందంజ

● రాజంపేటలో దూసుకుపోతున్న అతికారి క్రిష్ణ



**రాజంపేట మన జనప్రగతి మార్చి 22:-** జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం రాజంపేటలో ఉధృతంగా కొనసాగుతోంది. పార్టీ ఆదేశాలను సవాల్‌గా తీసుకున్న రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి క్రిష్ణ, ఇప్పటికే సుమారు 9000 వేల సభ్యత్వాలను విజయవంతంగా పూర్తి చేశారు. ఆదివారం సిద్ధవటంలో మీడియాతో మాట్లాడిన ఆయన, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికీ తిరిగి పార్టీ విధివిధానాలను వివరిస్తూ, త్వరలోనే 10,000 సభ్యత్వాల మార్కును చేరుకుంటామని అతికారి క్రిష్ణ ధీమా వ్యక్తం చేశారు. జనసైనికులు, వీరమహిళలు మరియు పార్టీ నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని తమ శక్తివంచన లేకుండా కృషి చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదుకు ఈనెల 24వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని ఆయన గుర్తు చేశారు. ఇంకా సభ్యత్వం తీసుకోని వారు తమ ఆధార్ కార్డు, ఫోటో, ఫోన్ నంబర్ మరియు నామినీ ఆధార్ వివరాలను అందించి తక్షణమే సభ్యత్వం పొందాలని ఆయన కోరారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రాజంపేట గడ్డపై జనసేన జెండాను రెపరెపలాడిస్తామని ఈ సందర్భంగా అతికారి కృష్ణ పునరుద్ఘాటించారు.

# "మా భగవతి విశాల్ జాగరణ్" ఒక శక్తివంతమైన ఆధ్యాత్మిక సాధన

డిజిపి, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్



**హైదరాబాద్, మన జనప్రగతి మార్చి 22:** "మా భగవతి విశాల్ జాగరణ్" ఒక శక్తివంతమైన ఆధ్యాత్మిక సాధనం అని, ఇది భక్తులు దివ్యమాతతో అనుసంధానం కావడానికి, ఆధ్యాత్మిక ఎదుగుదలను పొందడానికి సహాయపడుతుందని, దేవత పట్ల భక్తిని మరియు కృతజ్ఞతను వ్యక్తపరచడానికి, శాంతియుత, సంపన్నమైన జీవితం కోసం ఆమె ఆశీర్వాదం కోరడానికి ఒక మార్గమని తెలంగాణ డిజిపి, డైరెక్టర్ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో శిఖా గోయల్ తెలిపారు. సనాతన సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా, దైవిక రక్షణ, కుటుంబాల ఆశీర్వాదం కోసం ప్రేమ, కరుణ, భక్తి, ధర్మం వంటి విలువలను పెంపొందించేందుకు హైదరాబాద్, నాంపల్లి, ఎక్షిబిషన్ గ్రౌండ్స్ లో శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్ హైదరాబాద్ మా వైష్ణో దేవి మాత కు అంకితం చేస్తూ "మా భగవతి విశాల్ జాగరణ్" ను అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శిఖా గోయల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, మాట్లాడుతూ జాగరణ్ ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టించి, మనస్సును మరియు ఆత్మను శుద్ధి చేస్తుందిని అన్నారు. మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్ హైదరాబాద్ కోర్ కమిటీ సభ్యులు రామ్ కిషన్ అగర్వాల్, అంజనీ కుమార్ అగర్వాల్, రాకేష్ నర్సింగ్‌పురియా, సంజయ్ అగర్వాల్, ధీరజ్ అగర్వాల్, మనీష్ అగర్వాల్, పురుషోత్తం అగర్వాల్, ముఖేష్ అగర్వాల్, రాకేష్ జలాన్, ,సూర్యకమల్ జి పుత్రా, అంజనీ కుమార్ సరోగి, ల నేతృత్వంలో జరిగిన ఈ "మా భగవతి విశాల్ జాగరణ్" ను జమ్మూ – కాట్రా లోని మాత వైష్ణవ దేవి మందిర్ పూజారి లోకేష్ జి మహారాజ్ ప్రత్యేక పూజలు జరిపి ప్రారంభించారు. వేలాదిమంది భక్తులు పాల్గొని తల్లి భగవతి ఆస్థానంలో అఖండ జ్యోతి, మహాసభ, అతీంద్రియ దర్శనం, భజన గంగా, మాత నిధి, తారా రాణి కథ, ఆర్తి, మహా ప్రసాదం, ఖజానా వంటివి స్వీకరించారు. జోధ్‌పూర్ కు చెందిన ప్రముఖ జాతీయవాద గాయకుడు ఛోటూ సింగ్ రావ్నా న్యూఢిల్లీ కు చెందిన ప్రముఖ భజన గాయకుడు సుమిత్ సైని, హైదరాబాద్‌కు చెందిన గాయకుడూ భజన సామ్రాట్ మురారి దహిమా ఉత్సాహభరితమైన భక్తి వాతావరణంలో మాతా భగవతి ని స్తుతిస్తూ పాడిన భజనలు మరియు కీర్తనలు భక్తులను ఆధ్యాత్మిక అనుభూతిలో ముంచేతాయి. ఈ కార్యక్రమంలో జాంబాగ్ మాజీ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్, రాజస్థాన్ ప్రగతి సమాజ్ ప్రధాన కార్యదర్శి గోవింద్ నారాయణ్ రాతి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు కరోడీమల్ నర్సింగపూరియా తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్.

● చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మార్చి 22:-** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# ప్రపంచ రికార్డు సృష్టించిన అన్మిష్



**విశాఖపట్నం మన జనప్రగతి మార్చి 22:-** విశాఖపట్నంకు చెందిన భూపతిరాజు అన్మిష్ వర్మ ప్రపంచంలోని ఏడు అగ్నిపర్వత శిఖరాలను అత్యంత వేగంగా అధిరోహించి గిన్నిస్ రికార్డు సృష్టించారు. గతంలోని 200 రోజుల రికార్డును కేవలం 92 రోజుల్లోనే అధిగమించారు. మైనస్ 60 డిగ్రీల చలి, ఆహార లేమి వంటి కఠిన సవాళ్లను ఎదుర్కొని రష్యా నుంచి అంటార్కిటికా వరకు సాగిన ఈ సాహసయాత్రను విజయవంతంగా పూర్తి చేసి ఈ ఘనత సాధించారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన 10 కుటుంబాలు



**దేవనకొండ, మన జనప్రగతి, మార్చి 22:-** ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై దేవనకొండ మండలం గుండ్లకొండ గ్రామపంచాయతీ పరిధిలోని తువ్వదొడ్డి గ్రామానికి చెందిన సుమారు 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ మరియు కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యనిర్వహణ కార్యదర్శి గుండ్లకొండ రాందాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. పార్టీలో చేరిన వారికి నాయకులు కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చిన్న మద్దిలేటి సుధాకర్, గంగాధర్, తలారి నరసింహుడు, గువ్వల గంగన్న, మధుసూదన్, చిన్న రామలింగడు, మహేష్ ఆచారి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల సొసైటీ చైర్మన్ రాజశేఖర్ గౌడ్, మల్లికార్జున గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, నాగరాజు గౌడ్, పొట్లపాడు వెంకటేష్, కాకర్ల శాంతకుమార్, గుండ్లకొండ ఎంపీటీసీ, అలారుదిన్నె విజయ్ కుమార్ మరియు గుండ్లకొండ పంచాయతీ పరిధిలోని కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు మడుగులో పడి మహిళ మృతి



**గాలివీడు మన జనప్రగతి మార్చి 22 :-** గండిమడుగు లో మహిళా శవం లభ్యం నంది మండలం కు చెందిన అనితమ్మ (69) ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి శవాన్ని పంచనామా నిమిత్తం లక్కి రెడ్డి పల్లి ఆసుపత్రికి తరలించామని ఎస్సై నరసింహారెడ్డి తెలిపారు

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
23 -03-2026

## ఉద్దేహాల్‌లో చీరల పంపిణీ చేసిన యువ నాయకుడు మున్నా



**బొమ్మనహాల్ మన జనప్రగతి మార్చి 22:-** మండల పరిధిలోని ఉద్దేహాల్ గ్రామ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మున్నా రంజాన్ పండుగ వేడుకలు శుభ సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొత్తపల్లి మహేంద్ర చేతుల మీదుగా గ్రామంలోని సుమారు 200 మంది మహిళలకు ఉచితంగా చీరలు అందజేశారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ.. పేద మరియు అవసరమైన కుటుంబాలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. మహిళల సంక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సైకిల్ శాప్ హనుమంత, నాగరాజు, కే.ప్రభు, డీలర్ ఖాషింవలి, మరియు అభిమాన కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు. చీరలు అందుకున్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ధార్మిక విద్యపై అవగాహన కార్యక్రమం



**చిట్వేలి మన జనప్రగతి మార్చి 22: –** ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిట్వేలి శివాలయంలో పిల్లలకు ధార్మిక విద్యపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్ శ్రీరాముడు చరిత్రను పిల్లలకు వివరించి ధర్మ మార్గంలో నడవాలని సూచించారు. ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు శివ పిల్లలకు పోరాటయోధుడు రాణా ప్రతాప్ సింగ్ వీరత్వాన్ని వివరించారు. పిల్లలకు ఆట పోటీలు నిర్వహించారు. 110 మంది పిల్లలు ధార్మిక విద్యలో పాల్గొన్నారు. సంప్రదాయాలు, సంస్కృతి , గొప్పదని, పిల్లలకు వివరించి, చరిత్రను మన దేశ సంస్కృతిని తెలుసుకోవాలని సూచించారు. పిల్లలకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సాయిరాం, సునీల్ , శివ, నారాయణ పాల్గొన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసిన కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్ నీర్నెంల



**రామన్నపేట మన జనప్రగతి మార్చి 22: –**రామన్నపేట మండలం నీర్నంల గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారుఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్‌కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహా నాయకులు వల్లే. శేఖర్ రెడ్డిఆవుల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి చేతుల మీదుగా అరుదైన గౌరవం అందుకున్న పున్న వెంకటేశం

**రామన్నపేట మన జనప్రగతి మార్చి 22: –**రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పద్మశాలి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పున్న. వెంకటేశం పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ స్థాయి అవార్డు ప్రధాన ఉత్సవంలో భాగంగా మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా జాతీయస్థాయి అవార్డు అందుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ పద్మశాలి సంక్షేమ సంఘానికి కృషి చేస్తానని తనకు దక్కిన గొప్ప గౌరవం అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం నాయకులు అప్పం తిరుమలయ్య బడుగు రమేష్ పాల్గొన్నారు





## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి: సిపిఐ డిమాండ్



**పులివెందుల,మన జనప్రగతి మార్చి 22 :-** అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే నిలబెట్టుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. వేముల మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు నివాస స్థలాలు, గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని ప్రకటించిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు గడిచినా ఆ హామీలు అమలు కాలేదని విమర్శించారు.పట్టణ ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్లను పూర్తి చేసి అందిస్తామని చెప్పి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ చేపట్టిన ఆందోళనలో భాగంగా ఈ నెల 24న పులివెందుల ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా, పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 26న పులివెందుల మెడికల్ కళాశాల సందర్శన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య హాజరుకానున్నారని చెప్పారు. అలాగే కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ ఎన్. తులసిరెడ్డి, వైసిపి నాయకుడు ఎస్. సతీష్ కుమార్ రెడ్డి, సిపిఎం నాయకుడు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొననున్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో సిపిఐ వేముల మండల కార్యదర్శి చాంద్ భాషా, రైతు సంఘం నాయకులు మరియు ఇతర ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కష్టపడితే అన్ని సాధ్యమే.. ఐకమత్యంతోనే విజయం సాధిస్తాం




**కడప. మన జనప్రగతి మార్చి 22: –**కడప నగరంలోని రాజారాణి కళ్యాణ మండపం నందు డిప్యూటీ సీఎం అంజాద్ భాష ఆధ్వర్యంలో ఆదివారం 3వ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం లో కార్పొరేటర్లను సన్మానించే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడితే అన్ని సాధ్యమే ఐకమత్యంతో ని విజయం సాధిస్తామని ఆయన కార్పొరేటర్ ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి కార్యకర్త వచ్చే ఎన్నికలకు సిద్ధపడాలని వైఎస్ఆర్ సీపీ చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ప్రజలతో మమేకమై వారి మంచి చెడులను పంచుకోవాలన్నారు. కడప నగర అభివృద్ధి చెందిందంటే అది వైఎస్ఆర్సిపి తోనే సాధ్యమైందని ప్రజలకు తెలపాలన్నారు. కొంతమంది నాయకులు పార్టీని విడాలని ఆలోచనలు ఉంటే అది వారి చెడుకి అయితది కానీ మంచిది కాదన్నారు. వచ్చేది కచ్చితంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ గవర్నమెంట్ అని ప్రజలు ఇప్పటికే కోటను ప్రభుత్వం యొక్క చర్యల వలన విసిగి వేషాలు పోయారన్నారు..సీఈసీ నెంబర్ కొమ్మది సురేష్ బాబు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి వైఎస్ఆర్ కుటుంబాని వెంబడి నడుస్తున్నానని రాజకీయంలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని వాటిని తట్టుకొని నిలబడ్డ వాడే నిజమైన నాయకుడని నమ్మిన పార్టీని వంచించే వారికి ఎక్కడ కూడా స్థానం ఉండదని ఆయన తెలిపారు. మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష మాట్లాడుతూ కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ పరంగా అండగా ఉంటామని ఏ కష్టానైనా సరే తట్టుకొని నిలబడితే అంతకంత తిరిగి చెల్లించే స్థితికి మనం వచ్చాక ఇచ్చామన్నారు. కార్యకర్తలకు నూతన ఉత్తేజాన్ని ధైర్యాన్ని దిశా నిర్దేశాన్ని నాయకులు కలిగించారు. మాజీ మేయర్ పాక సురేష్ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి ముంతాజ్ బేగం ఎమ్మెల్సీ రాంచంద్రారెడ్డి, మల్లికార్జునరెడ్డి, మా సీమబాబు, యువ నాయకుడు ఉమేర్, 44వ డివిజన మాజీ కార్పొరేటర వెల్లాల హేమలత. వేల్లాల రామకృష్ణారెడ్డి. మాజీ మహిళా కార్పొరేటర్లు, కార్పొరేటర్లు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి



**వేంపల్లె మన జనప్రగతి మార్చి 22: –**మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం ద్వారా కూటమి ప్రభుత్వం తక్షణం అరటి రైతులను ఆదుకోవాలని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అరటి రైతులు గిట్టుబాటు ధర లభించక పోవడంతో పాటు వ్యాపారస్తులు రాక, కొనేవారు లేక అల్లాడి పోతున్నట్లు చెప్పారు. ఒక ఎకరా అరటి పంట సాగు చేసేందుకు రూ 1లక్ష 20 వేల నుంచి 1. 50 లక్ష వరకు ఖర్చు అవుతుందన్నారు. గతంలో ఒకానొక సందర్భంలో వ్యాపారస్తులు టన్ను అరటి కాయలు రూ 32 వేలకు కొనడం జరిగిందన్నారు. ప్రస్తుతం టన్ను అరటి రూ 4 వేలకు కూడ కూడా అడిగే వారు లేరన్నారు. అందువల్ల అరటి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు లోను అవుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం తక్షణం మార్కెట్ ఇంటర్వెన్షన్స్ ద్వారా రంగ ప్రవేశం చేసి టన్ను రూ 15 వేలకు చొప్పున ప్రభుత్వమే కొనవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో,అంగన్వాడీ సెంటర్లలో, హాస్టళ్లలో అరటిపళ్ళ వినియోగాన్ని ప్రభుత్వం పెంచాలన్నారు మోఢీ పాలనలో గతంలో ఎన్నడు లేని విధంగా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ పాతాళానికి పడిపోవడం శోచనీయమన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చేనాటికి 2014లో ఒక డాలర్ విలువ 68 రూపాయలుగా ఉండేదన్నారు. అప్పుడు నరేంద్ర మోఢీతో పాటు బిజెపి నాయకులు నాటి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం జరిగిందన్నారు. తాము అధికారంలోకి వస్తే రూపాయిని బలోపేతం చేస్తామని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారన్నారు. కాని ప్రస్తుతం గతంలో ఎన్నడు లేని విధంగా రూపాయి విలువ పాతాళానికి పడిపోయిందన్నారు.ప్రస్తుతం ఒక డాలర్ విలువ 93. 71 రూపాయలుగా ఉందన్నారు. ఇది ఆల్ టైం రికార్డ్ అన్నారు. దీనివలన దిగుమతుల బిల్లు పెరుగుతుందన్నారు . విదేశీ మారక నిల్వలు కరిగిపోతాయాన్నారు.విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పెట్రోల్, డీజిల్, పప్పు ధాన్యాలు, నూనెలు,ఎరువులు, తదితర వాటి ధరలు పెరుగుతాయని తెలిపారు. విదేశీ విద్య భారం అవుతున్నట్లు చెప్పారు. వెంటన రూపాయిని బలోపేతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తులసి రెడ్డి మోఢీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.


## రక్తదాన శిబిరంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్




**శేరిలింగంపల్లి మన జనప్రగతి మార్చి 22: –** స్వాతంత్ర సమరయోధులు, దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా స్టీఫెన్ వారి సన్నిహితుల ఆధ్వర్యంలో పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ దేశం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ వర్ధంతి ఇంత ఘనంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని, భగత్ సింగ్ లాంటి వారు చేసిన ప్రాణ త్యాగల ఫలితమే మనం ఆస్వాదిస్తున్న స్వాతంత్రం అని రవికుమార్ అన్నారు. ఆయన జీవితం మన ప్రధాని మోదీ కి ,మాలాంటి ఎంతో మంది నాయకులకు స్పూర్తి అని, మనం కూడా ఆయన స్పూర్తి తో దేశం కోసం దేశా అభివృద్ధి కోసం మనం కూడా ఎంతో కొంత మన బాధ్యతలను నిర్వహించాలన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసి, సంవత్సరంలో కనీసం ఒకటి రెండు సార్లైన బ్లడ్ డొనేట్ చేయాలని, దీని వలన కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి మనం కూడా చాలా ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అర్జున్, స్టీఫెన్, ప్రభాకర్, శివ, బంటి, మరియు వారి సన్నిహితులు పాల్గొన్నారు.

## చెన్నూరు పెన్నా నది తీరంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం... ఉప ఆలయాలకు మహర్దశ

- పర్యాటకులను ఆకర్షిస్తున్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి
- శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయాలు
- 27న జరిగే శ్రీరామనవమి ఉత్సవాలకు ఏర్పాట్లు




**చెన్నూరు, మన జనప్రగతి, మార్చి,22 :-** చెన్నూరు పెన్నా నది కాజీపేట మండలం చెన్న ముక్క పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆంజనేయ పురం పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం. శ్రీ సమేత సత్యనారాయణ స్వామి. శివాలయం. ఉపా ఆలయాలకు మహర్దశ వస్తున్నది. ఎకరా పైగా విస్తీర్ణంలో ఉన్న ఈ ఆలయాలను ఆలయాల అభివృద్ధి కమిటీ పేరుతో అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయాన్ని చెన్నూరుకు చెందిన పూర్వీకులు 80 ఏళ్ల కిందట ఈ ఆలయాన్ని నిర్మించారని తెలిసింది. చెన్నూరు గ్రామానికి చెందిన గ్రామస్తులకు అనేకమందికి కాజీపేట మండలంలో చనముక్కపల్లి. చమర్లపల్లి ములపాకు కొత్త నెల్లూరు ఆంజనేయ పురం పరిసర ప్రాంతాల్లో అధిక సంఖ్యలో వ్యవసాయ భూములు ఉండేవి. చెన్నూరు పెన్నా నదిపై వంతెన లేని సమయంలో వర్షాకాలంలో పెన్నా నదికి నీటి ప్రవాహం వస్తే తిప్పల సహాయంతో అవతల ఒడ్డుకు వెళ్లేవారు. పెన్నా నదిలో నీరు లేని సమయంలో నడిచి వెళ్లేవారు ఇలా కొనసాగుతుండడంతో తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలన్న ఉద్దేశంతో చెన్నూరు గ్రామానికి చెందిన వారు పెన్నా నది ఒడ్డున శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయాన్ని నిర్మించారు. పెన్నా నదిపై 1955లో చెన్నూరు వద్ద వంతెన నిర్మించారు. అప్పటినుంచి చెన్నూరు గ్రామానికి చెందిన వారికి రవాణా సౌకర్యం సులభంగా మారింది. ప్రతి ఏడాది శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి పురస్కరించుకొని ఉత్సవాలు చేస్తున్నారు. ఆంజనేయ స్వామి ఆలయానికి ఎదురుగా ఉప ఆలయాలు వెలిశాయి. ఈ ఆలయాలు నిర్మాణానికి చెన్నూరు కి చెందిన దివంగత పొట్టి పాటి నాగ సుబ్బారెడ్డి( పైల్వాన్) శ్రీకారం చుట్టారు. శ్రీ సమేత సత్యనారాయణ స్వామి. శివాలయం. వినాయక సుబ్రహ్మణ్యం స్వామి ఆలయాలను నిర్మించారు. ఆలయాల పరిధిలో నవగ్రహాలు. నాగుల విగ్రహాలు అమ్మవారి విగ్రహాలు కొలువు తీరాయి. ప్రతి సంవత్సరం మాఘ పౌర్ణమిలో శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద ఉచిత సామూహిక వ్రతాలు నిర్వహించడం ప్రతి ఏడాది ఆనవాయితీగా వస్తున్నది. సత్యనారాయణ స్వామి వ్రతాలకు కాజీపేట చెన్నూరు మండలాలకు చెందిన అనేకమంది భక్తులు తరలివస్తుంటారు. శ్రీరామనవమికి శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో విశిష్ట పూజలు జరుపుతారు. భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉదయం అల్పాహారం. మధ్యాహ్నం. సాయంత్రం. అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేస్తున్నారు. కడప కర్నూల్ జాతీయ రహదారి ప్రక్కన ఈ ఆలయాలు వెలిసి ఉండడంతో తీర్థయాత్రలు పర్యాటకులు ను ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల ఆలయాల అభివృద్ధి కమిటీ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. దాతలు సహాయంతో ఆలయాలకు విద్యుత్ సౌకర్యం మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. ఈ ఆలయాలకు ఎదురుగా జాతీయ రహదారిపై దాతల సాయంతో ఎత్తైన శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన తయారు చేస్తున్నారు.

## వేంపల్లెలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తాం



**వేంపల్లె మన జనప్రగతి మార్చి 22: –**జిల్లాలో వ్యాప్తంగా వేసవి కాలంలో తాగునీటి సమస్య రాకుండ చర్యలు చేపట్టుతున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి వెంకట సుబ్బయ్య తెలిపారు. ఆదివారం వేంపల్లెలోని బిడ్డాల మిట్ట ప్రాంతంలో చేపట్టిన ఇంటి, నీటి పన్నులు వసూలు కార్యక్రమాన్ని డిపిఓ వెంకట సుబ్బయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే ఇంటింటికి వెళ్లి పన్నులు చెల్లించాలని ప్రజలు కోరారు. అనంతరం ఆయన ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పన్నులు వసూలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 31 కోట్లు పన్నులు రావాల్సి ఉండగా సుమారు 21 కోట్లు పన్నులు వసూలు అయినట్లు తెలిపారు. మిగతాది మార్చి ఆఖర్ నాటికి వసూలు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేంపల్లె పంచాయతీ పరిధిలో 4.15 కోట్లు పన్నులు వసూలు చేయాల్సి ఉండగా 1.15 కోట్లు వసూలు అయినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చూస్తే వేంపల్లె పంచాయతీలో పన్నులు ఎక్కువగా వసూలు కావాల్సి ఉందని చెప్పారు. వేంపల్లె పంచాయతీ పరిధిలోని శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన వాణిజ్య సముదాయం కాంప్లెక్స్ కు సంబంధించి 4 సంవత్సరాలు నుండి కట్టక పోవడంతో రూ 62 లక్షలు రావాల్సి ఉందని చెప్పారు. ప్రజలు పన్నులను ఆన్ లైన్ లోనే చెల్లించాలని కోరారు. పన్నులు వసూల్లో నిర్లక్ష్యం చేయకుండా సిబ్బంది అందరూ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్ని పన్నులు వసూలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగలు ఆప్యాయతలు, అనుబంధాలు పెంచుతాయి

**• ఉగాది పారణ పండుగ విందులో బిటెక్ రవి, తులసి రెడ్డి**



**వేంపల్లె మన జనప్రగతి మార్చి 22:–** పండుగలు మనుషుల మధ్య ఆప్యాయతలు, అనుబంధాలు పెంచుతాయని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులిసిరెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లె లోని కాపు వీధిలో టిడిపి నేత ఎద్దుల శేషారెడ్డి ఇచ్చిన ఉగాది పారణ విందుకు టిడిపి పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి, తుంగభద్ర హైలెవల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డిలు విచ్చేయడం జరిగింది. దీంతో వారికి టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. విందుకు విచ్చేసిన టిడిపి నేతలతో, మహిళలతో కాసేపు పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ముచ్చటించారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వలన అందరిని కలుసుకొనేందుకు వీలు కలుగుతుందని బిటెక్ రవి తెలిపారు. మనుషుల మధ్య ఆప్యాయతలు,అనుబంధాలు పెంచడంలో పండుగలు ప్రముఖ పాత్ర వహిస్తాయన్నారుటిడిపి పార్టీ కోసం పని చేస్తున్న యువతకు న్యాయం చేసేందుకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువత నిరుత్సాహ పడకుండా పార్టీ కోసం పని చేయాలని బిటెక్ రవి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగధర్ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు యాసిన్, రాహుల్, షోహెల్, హర్షద్ నాగభూషణం రెడ్డి, జనసేనా నేత రవిశంకర్ పాల్గొన్నారు.


# రాష్ట్ర పండుగగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి: మంత్రి సవిత

**• నేడు రాష్ట్ర వ్యాప్తంగా దొమ్మేటి జయంతోత్సవం**

**• రాజమండ్రిలో రాష్ట్ర స్థాయి జయంతి**

**• ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం**

**• సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్‌కు మంత్రి సవిత ధన్యవాదాలు**





**అమరావతి మన జనప్రగతి మార్చి 22:–** కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని, ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలని నిర్ణయించడంపై సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి... శెట్టి బలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్తని కొనియాడారు. విద్య ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారన్నారు. కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో వయోజన విద్యకు కృషి చేసిన మేధావి అని కొనియాడారు. ఆయన చేసిన సేవలను భవిష్యత్తరాలకు తెలియజేయాలన్న లక్ష్యంతో దొమ్మేటి జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు.ఎన్నికల ముందు నిర్వహించిన పాదయాత్రలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని అప్పట్లో మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నారన్నారు. సోమవారం రాజమండ్రిలో దొమ్మేటి వెంటకరెడ్డి రాష్ట్రస్థాయి జయంతిని నిర్వహించనున్నట్లు తెలిపారు. మాట తప్పని నాయకుడంటూ మంత్రి లోకేశ్ పై మంత్రి సవిత ప్రశంసలు కురిపించారు. శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించడంపై ఆ ప్రకటనలో సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించిన మల్లికార్జున రావు



**వేంపల్లె మన జనప్రగతి మార్చి 22:–** స్థానిక శ్రీ సాయి నగర్ లో నూతనంగా వెలసిన దుర్గమ్మ ఆలయాన్ని ఆదివారం కడప విజయదుర్గాదేవి ఆలయ వ్యవస్థాపకుడు సుధా మల్లికార్జునరావు సందర్శించారు. ముందుగా దుర్గమ్మ ఆలయ వ్యవస్థాపకులు, జడ్పిటిసి ఏం. రవి కుమార్ రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం ఆయనకు తీర్థప్రసాదాలను అందజేసి శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా సుధా మల్లికార్జున రావు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం శ్రస్రోత్త బద్ధంగా నిర్మించడం జరిగిందని తెలిపారు. వేంపల్లిలో ఇటువంటి ఆలయం వెలచడం చాలా సంతోషంగా ఉందన్నారు. బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కులాయప్ప, కటిక .చంద్రశేఖర్, మాజీ అధ్యక్షులు కొత్తూరు రెడ్డయ్య, వార్డు మెంబర్ ఆంజనేయులు, ఆయనను ఆలయం వద్ద కలిసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్ ఎల్ వి ప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీనివాసులురెడ్డి, శివయ్య,శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం నిర్వహణ

**• పర్యావరణ సంరక్షణపై కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పిలుపు**








**హన్మకొండ మన జనప్రగతి మార్చి 22:–** తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ,హనుమకొండ జిల్లా ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ అటవీ దినోత్సవాన్ని కాకతీయ జూలాజికల్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా అటవీ శాఖాధికారి బి.లావణ్య,ఫారెస్ట్ కాంప్లెక్స్ సుబేదారి నుంచి కాకతీయ జూలాజికల్ పార్క్ వరకు నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పర్యావరణ పరిరక్షణపై ప్రాధాన్యతను వివరించారు.అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,దాని కోసం అడవులకు వెళ్లాల్సిన అవసరం లేదని,ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.మట్టి పాత్రల్లో నీరు,ఆహారం ఉంచడం ద్వారా పక్షులు,జీవజాలానికి సహాయపడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు,ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్ బి.మయూరి,ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యులు ఇందారం నాగేశ్వర్ రావు,చెలుపూరి శ్యామ్ సుందర్,పిట్టల రవి బాబు,కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిప్పని రాధిక,జిల్లా అటవీ శాఖ సిబ్బంది,జూ పార్క్ సెక్షన్ ఆఫీసర్లు సూరిదాస్,శివ కుమార్,బీట్ ఆఫీసర్లు శారద,శ్వేత,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తొపనపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణము పనులకు శంకుస్థాపన

**• నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నెక్కొండ మన జనప్రగతి మార్చి 22:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తొపనపల్లి గ్రామంలో 10 లక్షలతో అంతర్గత సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ,తోపనపల్లి సర్పంచ్ చాగంటి మమత –తిరుమల్ పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్యా,ఉపసర్పంచ్ మాలి బిక్షపతి,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ లావుడ్యా తిరుమల్ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణకోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి చల్లా శ్రీపాల్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కొత్తపల్లి రత్నం,మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న, ఎన్ఎస్ యుఐ బోడ శ్రీకాంత్ కొనిజెటి బిక్షపతి బాల్నే ప్రశాంత్, తొపనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల పట్టణములో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఇన్స్పెక్టర్ శాంతిలాల్



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మార్చి 22:–** జిల్లా యస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో, పులివెందుల డి.యస్.పి, మురళి ఉత్తర్వుల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పులివెందుల పట్టణము నందు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శాంతిలాల్ తన సిబ్బందితో కలసి మైనర్లు నడుపుచున్న వాహనాలను సీజ్ చేసి,వారి సంరక్షకుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడమైనది.అదేవిధముగా మైనర్లకు బైకులు ఇవ్వటము వలన మైనర్లతో పాటు వారి సంరక్షకులపైన మరియు సంభందిత వాహన యజమానులపై చట్టపరంగా తీసుకొను చర్యల గురించి వారికి హెచ్చరించడమైనది. హెల్మెట్ లేకుండా బైకులు నడుపుట వలన, రాష్ డ్రైవింగ్, మధ్యము సేవించి వాహనాలు నడుపుట మరియు ట్రిపుల్ రైడింగ్ వంటి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినచో, నూతనముగా అమలులోకి వచ్చిన ఎంవి యాక్ట్ చట్టము మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు

# షాద్‌నగర్‌లో 'హ్యాపీ సండే' సందడి

**• ప్రజలతో కలసి ఆనందోత్సాహాలు**




**షాద్ నగర్,మన జనప్రగతి మార్చి 22:–** షాద్‌నగర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా "హ్యాపీ సండే " కార్యక్రమం గౌరవ చైర్మన్ బస్వం అధ్యక్షతన మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా యోగా, కరాటే, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించి ప్రజలను ఆకట్టుకున్నారు. యోగా గురువులు ఆరోగ్యంపై అవగాహన కల్పించగా, షాద్ నగర్ లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ విద్యార్థులు కరాటే బృందం తమ ప్రతిభతో అలరించింది.ఈ కార్యక్రమంలో గౌరవ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నృత్య కళాకారులు, మిమిక్రీ ఆర్టిస్టులు తమ ప్రదర్శనలతో సందడిని మరింత పెంచారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ప్రజలు 'హ్యాపీ సండే'ను ఆనందంగా, ఉత్సాహంగా గడిపారు. ప్రజలకు వినోదంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం విజయవంతమైందని షాద్‌నగర్ పురపాలక సంఘం కమిషనర్ సునీత రెడ్డి తెలిపారు.

# పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కూనూరు లక్ష్మణ్



**రామన్నపేట మన జనప్రగతి మార్చి 22:** శ్రీపరాభవ ఉగాది సందర్భంగా వెల్లంకిలోని ఆచార్య కూరెళ్ళ గ్రంథాలయంలో కవి సమ్మేళనంతో పాటు "కూరెళ్ళ విఠలాచార్య సాహిత్యం–నవమాలోచనం''అను పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కూనూరు లక్ష్మణ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య సంపాదకత్వంలో వెలువడిన "కూరెళ్ళ సాహిత్యం– సమాలోచనం" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆచార్య కూరెళ్ల సాహిత్యం పై డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సుకు సంబంధించిన వ్యాసాలను ఒక పుస్తకంగా తీసుకురావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నారు. డాక్టర్ కూరెళ్ళ సమగ్ర సాహిత్యానికి ఈ పుస్తకం నిలువుటద్దం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య పల్లెల్లో ఉంటూ తన ఇంటినే గ్రంథాలయంగా మార్చి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి వ్యక్తియని, ఎంతోమందికి ఆదర్శప్రాయులని అన్నారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న 40 మంది కవులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య, పుస్తక సంపాదకులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, మహిళాభారతి అధ్యక్షులు డాక్టర్ దాసోజు పద్మావతి, కార్యక్రమ సమన్వయకర్త, యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, కూరెళ్ల గ్రంథాలయం అధ్యక్ష కార్యదర్శులు భోగోజు గోవర్ధనాచారి, కూరెళ్ళ నర్మద తోపాటు పలువురు సాహితీవేత్తలు కవులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మార్చి 22:–** శిల్పరామం, నందు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి కళాతరంగిని సమస్త రాజేష్ బాబు కళాబృందం చే నృత్య ప్రదర్శనలు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే ప్రాంగణమంతా సందడిగా మారింది, ఇందులో భాగంగా మూషిక వాహన భరతనాట్యం, గరుడ గమన భరతనాట్యం, ఐగిరి నందిని అమ్మవారి నృత్యం, మధుర నగరిలో సినీ నృత్యాలు, శశిరేఖా శశిరేఖ సినీ నృత్యం, చందమామయు జానపద నృత్యం, స్నేక్ డాన్స్, చక్కని తల్లికి చాంగుబలా నృత్యం, వన్నెలాడి టిక్కులాడి జానపద నృత్యం, శంకర నాద శరీర పర భరతనాట్యం, మొదలగు పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు, ప్రేక్షకులు చిన్నారులను కరతాల ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు, కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం పరిపాలన అధికారి టి విశ్వనాథ్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి సుబ్బారావు మరియు ఎం ఇస్మాయిల్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
23 -03-2026

# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలి

**ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**మహిళలు వ్యాపారాలు చేసుకోవడానికి సువర్ణ అవకాశాలు**

**నీటి వృధాతో మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం: మంత్రి సీతక్క**










**ములుగు జిల్లా, మన జనప్రగతి మార్చి 22:** గ్రామ అభివృద్ధిలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మహిళలు వ్యాపారాలు చేసుకోవడానికి సువర్ణ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, నీటి వృధాతో మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం గోవిందరావు పేట మండలం పస్రా గ్రామం లో 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా రోడ్స్, డ్రైనేజీలు పరిశుభ్రత కార్యక్రమంలో, ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జల మహోత్సవం ర్యాలీ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నీటిని వృధా చేస్తే మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందని అవసరం మేరకు మాత్రమే నీటిని ఉపయోగించుకోవాలని భూగర్భ జలాలను పెంపొందించుకోవడం కోసం ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో ఇంకుడు గుంతలను, ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చెరువులను కాపాడుకుంటూనే అడవులను సంరక్షించుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వ్యర్థాలను చెత్తను విచ్చలవిడిగా రహదారుల పైన పరిసర ప్రాంతాలలో వేయకుండా ప్రత్యేకంగా చెత్త కుండీలను ఏర్పాటు చేసుకొని వాటిలో వేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం గ్రామ పరిశుభ్రత లో కీలకపాత్ర పోషిస్తుంటారని వారందరిని చిన్న చూపుతో చూడకుండా గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహిళా సంఘాల సభ్యులకు రుణాలను అందించి వివిధ వ్యాపారాలలో ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు.ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడానికి, పాఠశాల విద్యార్థులకు కూడా పాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.పాల కొరత సమస్య తీర్చడం కోసం మహిళా సంఘాల సభ్యులు గేదెల పెంపకం పై ప్రత్యేక దృష్టి సాధించాలని దీని ద్వారా పాల సమస్య తీయడంతో పాటు వారికి ఆర్థిక ప్రయోజనాలు కూడా చేకూరతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డు కలిగిన వారు ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇందిరమ్మ బీమా పాలసీ ద్వారా ఐదు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుందని, రేషన్ కార్డు పొందని నిరుపేదలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గ్రామాలలో కుల మతాలకు అతీతంగా గ్రామస్తులందరూ ఒకే చోట చేరి పండుగ జరుపుకోవడానికి గ్రామ మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తుందని ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావడం జరుగుతుందని వారు కూడా గ్రామ అభివృద్ధికి కావాల్సిన సహాయ సహకారాలు, సలహాలు సూచనలు అందిస్తారని గ్రామస్తులు కలిసి మేలిసి పండగ నిర్వహించుకోవాలని, ఆత్మీయ సమ్మేళనం తరహాలో గ్రామ పెద్దలను సన్మానించడం జరుగుతుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాలలో విజయవంతంగా పారిశుధ్య పనులను నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ కార్యాలయాలలో పరిశుభ్రత పనులు నిర్వహించి పెండింగ్ ఫైల్స్ సమస్యను పరిష్కరించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్చ్ 12వ తేదీన నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పారిశుధ్యం, నీటిని పొదుపు పలు అంశాలలో కూడా ప్రజాప్రతినిధులు శ్రద్ధ కనపర్చాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులను గౌరవిస్తూ స్వచ్ఛత విషయంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల లో పారిశుద్ధ్యం కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సమస్య లేదని, ఏప్రిల్, మే నెలలో గ్రామాల తో పాటు గిరిజన హ్యాబిటేషన్లలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలలో భాగంగా గ్రామాలకు సమీపంలోని బావుల నుండి నీటిని ట్యాంకుల ద్వారా నీటిని పంపిణీ చేయడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశామని వివరించారు. అటవీ ప్రాంతాలలో ఉండే గిరిజన హ్యాబిటేషన్లలో కూడా ట్రాక్టర్ వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటిని పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని అవసరమైన చోట బబుల్ క్యాన్స్ తో కూడా నీటిని అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు.నీటి పొదుపు పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని అన్నారు. మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక లతో కలిసి పంచాయతీ పారిశుద్ధ కార్మికులను శాలువతో సత్కరించారు. అనంతరం జల మహోత్సవం ప్రతిజ్ఞ చేసి గ్రామపంచాయతీ కార్యాలయం ఝాన్సీ కిరాణం నుంచి సినిమా హాల్ ముందు నుంచి అటవీ శాఖ కార్యాలయం వరకు జల మహోత్సవం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా పంచాయతీ అధికారి కే వెంకటయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ మాణిక్యరావు, డిప్యూటీ ఈ ఈ సునీత, పసర సర్పంచ్ సుమలత, ఎంపీఓ సుమలత, కార్యదర్శి శరత్, స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జల సంరక్షణ కోసం నడుంబిగించాలి...

**- నీటి ఎద్దడి శాశ్వత నివారణ చర్యలు ప్రజల చేతుల్లో నే...**

**- వర్షపు నీరును ఒడిసి పట్టండి ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఏర్పాటు చేయండి.**

**- నగర మేయర్ కొలగని శ్రీనివాస్**





**కరీంనగర్,మన జనప్రగతి మార్చి 22:** వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటి పోయే పరిస్థితులు ఉన్నాయని, జల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని, నీటి ఎద్దడి శాశ్వత నివారణ జల సంరక్షణతోనే సాధ్యమని, నీటిని సంరక్షించే బాధ్యత ప్రజల చేతుల్లోనే ఉందని నగర పాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక వైశ్య భవన్ లో మానేరు పర్యావరణ సమితి ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ముందుగా సుజలాం సుఫలాం అనే గోడ ప్రతులని ఆవిష్కరించి మాట్లాడారు . ఎండాకాలం త్రాగునీరు లేక ఎంతో మందిప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో వాన నీరు వృధాగా పోతున్న దానిని ఒడిసిపట్టుకోవాలనే ఆలోచన చేయకపోవడంతోనే, నేడు ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు. నగరం లో ప్రతి ఒక్కరు తమ ఇంటిలో కచ్చితంగా ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసుకోవాలని అన్నారు.వ్యవసాయ భూముల్లో కూడా ఇంకుడు గుంతలు ఉంటే సాగునీరుకు ఇబ్బందులు ఉండమన్నారు. మానేరు పర్యావరణ సమితి అధ్యక్షులు తోట లక్ష్మణ రావు మాట్లాడుతూ పొలాలలో ఎండిపోయిన బోరు భావి చుట్టు ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవచ్చునని, గుట్టల చుట్టు, బీడు భూముల చుట్టు కాంటూరు కంధకాలు త్రావ్వుకోవాలని, ప్రతి గ్రామం లో వాగుకు అడ్డంగా వాటర్ షెడ్ ప్రాజెక్ట్ నిర్మాణం చేసుకోవటం వలన భూగర్భ జలాలు పెరిగి నీటి కొరత తీరు తుందని అన్నారు. సర్వో దయ అధ్యక్షులు పెద్ది లక్ష్మీనారాయణ మాట్లాడు తూ కలుషిత నీరు త్రాగడం వలన లక్షలాది మంది ప్రజలు రోగాల భారిన పడుతున్నారని ,చాలా మంది చిన్న పిల్లలు చనిపోతున్నారని ,జలవనరులు కలుషితం కాకుండా కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో66 వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్, మానేరు పర్యావరణ సమితి బాధ్యులు గంజి స్వరాజ్యబాబు, సామ నారాయణ, కొమురవెల్లి వెంకటేశం, గంగిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అల్లిపల్లికి పాదయాత్ర

**● క్రీస్తు శ్రమలను స్మరిస్తూ కాలి నడకన కదిలిన రోమన్ క్యాథలిక్ సంఘస్తులు ● విచారణ గురువులు రెవ" ఫాదర్ కృప చారి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు.**





**సత్తుపల్లి, మన జనప్రగతి మార్చి 22:** క్రీస్తు శ్రమలను పురస్కరించుకొని క్రైస్తవ భక్తులు ఫిబ్రవరి నెలలో ప్రారంభించి 40 రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు కొనసాగిస్తారు. ప్రపంచమంతా జరుపుకునే గుడ్ ఫ్రైడే క్రీస్తు శ్రమల కాలాన్ని పురస్కరించుకొని దానికి ముందస్తుగా సత్తుపల్లి మౌంట్ కార్మెల్ చర్చ్ ఆధ్వర్యంలో అల్లిపల్లి మరియమాత సన్నిధికి క్రైస్తవ భక్తులు కాలినడకన పాదయాత్ర నిర్వహించారు. దారి పొడవునా భక్తి గీతాలు ఆలపిస్తూ జపమాల చదువుతూ కదిలారు. సుమారు 30 కిలోమీటర్లు సాగిన పాదయాత్రలో వృద్ధులు సైతం పాల్గొనడం విశేషం. అల్లిపల్లి కొండపై రెవ" ఫాదర్ మనోజ్, రెవ" ఫాదర్ మ్యారియో , రెవ"ఫాదర్ కృపాచారి, సహాయక గురువులు రెవ" ఫాదర్ జార్నేష్ దివ్య బలి పూజ నిర్వహించి భక్తులకు ఆశీర్వాదం అందజేశారు. అనంతరం కిష్టాపురం గ్రామ సంఘస్తులు పాదయాత్ర నిర్వహించి అల్లిపల్లి చేరిన భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో రోమన్ క్యాథలిక్ సంఘస్తులు, ఇతర సంఘాల క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పేటలో వెలగని స్ట్రీట్ లైట్లు ఐమాక్స్ లైట్లు ను అధికారులు పరిశీలించండి: మహమ్మద్ అజార్

**చీకటి పడితే భయాందోళనలో మహిళలు చిన్నారులు వృద్ధులు**

**అంబర్ పేట పోలీస్ లైన్‌లో వెలగని వీధి లైట్లు, చీకటి పడితే ప్రమాదాలు దొంగతనాలు**

**అధికారులు తక్షణమే అంబర్ పేటలో వీధిలైట్ల మరమ్మతులు చేపట్టండి**



**అంబర్ పేట మన జనప్రగతి మార్చి 22:** రంజాన్ మాసం సందర్భంగా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తాత్కాలిక లైట్లు, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ సిబ్బంది తొలగించడం ప్రారంభించారు.అంబర్‌పేట్ పరిధిలో ఇప్పటికే చాలా స్ట్రీట్ లైట్లు మరియు ఐ-మాస్ లైట్లు పనిచేయకపోవడం వల్ల, ఈ లైట్ల తొలగింపు తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారి, ఈ ప్రాంతం మొత్తం చీకటితో ఉంటుందని లైట్లను తొలగించవద్దని బిఆర్ఎస్ పార్టీ అంబర్ పేట నియోజకవర్గం సీనియర్ నాయకులు మహమ్మద్ అజార్ అన్నారు.ప్రస్తుతం అంబర్‌పేట్‌లోని పలు కాలనీలు, ముఖ్య రహదారులు మరియు అంతర్గత వీధుల్లో స్ట్రీట్ లైట్లు సరిగా పనిచేయకపోవడం ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తుందని, రాత్రి సమయంలో చీకటి కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు చిన్నారులు రాత్రి వేళలో బయటకు పనిమీద వెళ్లాలంటే భయాందోళనలకు గురవుతున్నారని చీకటి కారణంగా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉంటుందని, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో వీధి లైట్లు కీలక పాత్ర పోషిస్తాయని,ఇలాంటి పరిస్థితుల్లో జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ విభాగం నిర్లక్ష్యం ప్రజల్లో ఆందోళన కలిగిస్తుందని,అందువల్ల జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ అధికారులు వెంటనే స్పందించి, అంబర్‌పేట్ పరిధిలో పనిచేయని అన్ని స్ట్రీట్ లైట్లు మరియు ఐ-మాస్ లైట్లను పరిశీలించి, తక్షణమే మరమ్మత్తు చేసి, ప్రాంతంలో పూర్తి స్థాయిలో వెలుగులు పునరుద్ధరించాలని అధికారులను కోరుచున్నాము, ఇకపై ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకొని, స్ట్రీట్ లైట్ల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు మహమ్మద్ అజార్ తెలిపారు.

# నిర్మల్ జిల్లాలో యువకుడి సేవలకు ప్రశంసలు..



**నిర్మల్ మన జనప్రగతి మార్చి 22:** నిర్మల్ జిల్లా, లోకేశ్వరం మండలం పరిధిలోని ధర్మగడ్డ గ్రామానికి చెందిన సాయి కుమార్ తన కృషితో స్థానికంగా మంచి గుర్తింపు పొందుతున్నాడు. విద్యా రంగం మరియు సామాజిక కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాడు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ, తాను సామాజిక సేవలో భాగంగా తన వంతు కృషి కొనసాగిస్తున్నానని తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతం కల్పించేందుకు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు.సాయి కుమార్ చేస్తున్న సేవలను గ్రామ ప్రజలు అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174